నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం...!

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

రంగారెడ్డి Rangareddy	ఆదివారం 01-11-2026 SUNDAY 01-11-2026	సంపుటి: 15 Volume: 15	సంచిక: 142 Issue : 142	పేజీలు : 8 Page's: 8	వెల: 3/- Rs: 3/-

అకారణంగా ఎదురయ్యే విమర్శ విజయానికి నాంది

- అబ్దుల్ కలాం

తెలంగాణలో బ్యాలెట్
ఎన్నికలకు సిద్ధమా?

హైదరాబాద్, (నమస్తే హైదరాబాద్): తెలంగాణలో బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలకు వెళ్తే బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు రాజీనామా చేసేందుకు సిద్ధమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సవాల్ చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్ధమైతే తాను, తమ పార్టీ కేంద్ర నాయకత్వాన్ని ఒప్పిస్తామని స్పష్టం చేశారు. ఈనాటి ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్) ప్రక్రియతోనే దేశంలో కాంగ్రెస్ అధికారం కోల్పోయిందా..? అని ప్రశ్నించారు. తమిళనాడులో 60 ఏళ్ల నుంచే కాంగ్రెస్ అడ్రస్ లేకుండా పోయిందని ప్రస్తావించారు. (శనివారం) హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్

మిగతా 2లో...

'ఎలాంటి సాయానికైనా సిద్ధం'
ఏపీ మంత్రికి తెలంగాణ డిప్యూటీ సీఎం ఫోన్

హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్): మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌కు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేశారు. ఆర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను ఉపముఖ్యమంత్రికి మంత్రి గొట్టిపాటి రవి వివరించారు. సిబ్బంది, సామాగ్రిని కొరత ఉంటే తెలియజేయాలని భట్టి కోరారు. తెలంగాణ నుంచి ఎలాంటి సాయమైనా చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో 1,100 మందికి పైగా తెలంగాణ విద్యుత్ సిబ్బంది పని చేస్తున్నారని ఏపీ మంత్రి తెలిపారు.

మిగతా 2లో...

'ఢిల్లీ మార్చ్'కు రాహుల్ పిలుపు
అనుమతి లేదన్న పోలీసులు

- దేశ రాజధానిలో రాజకీయ వేడి!
- ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్
- మింటో రోడ్ జంక్షన్ నుంచి రామ్‌లీలా మైదానం వరకు ఇండి కూటమి తలపెట్టనున్న మార్చ్‌కు అనుమతి లేదని పోలీసులు చెప్పారు.

న్యూ ఢిల్లీ : నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండి కూటమి తలపెట్టనున్న భారీ ర్యాలీలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రజలకు పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు, పౌరులు, యువకులు అధిక సంఖ్యలో తరలిరావాలని అన్నారు. శనివారం తన 'ఎక్స్'? ఖాతాలో ర్యాలీకి సంబంధించిన వివరాలను ప్రకటించారు. ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు మింటో రోడ్- కన్నాట్ ప్లేస్ జంక్షన్ నుంచి ప్రారంభమయ్యే మార్చ్, రామ్‌లీలా మైదానం వరకు సాగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,

మిగతా 2లో...

తెలంగాణలో క్రాప్ హాలిడేపై
మంత్రి తుమ్మల క్లారిటీ

రైతన్నలు ఆయిల్‌పామ్ సాగు వైపు మొగ్గు చూపాలి.

హైదరాబాద్, (నమస్తే హైదరాబాద్): రాష్ట్రంలో క్రాప్ హాలిడేపై తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్లారిటీ ఇచ్చారు. తెలంగాణలో ప్రభుత్వం ఎక్కడా క్రాప్ హాలిడే ప్రకటించలేదని స్పష్టం చేశారు. (శనివారం) హైదరాబాద్‌లో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. క్రాప్ హాలిడేపై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న ప్రచారం అవాస్తవమని.. రైతులు ఈ విషయాన్ని నమ్మొద్దని అన్నారు. ఎల్‌నినో ప్రపంచవ్యాప్త విపత్తు అని.. ఈ విషయంలో ముందస్తు జాగ్రత్తలను తాము తీసుకుంటున్నామని తెలిపారు. ఆరు నెలలుగా రైతన్నలకు ఎల్‌నినోపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అధిక నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి, సమీకృత పంటల సాగుకు ప్రోత్సాహం కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు.ప్రతి వారం వాతావరణం, వర్షపాతం, భూగర్భ జలాల వివరాలను అన్నదాతలకు చేరవేస్తున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. రైతులకు సబ్సిడీపై ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో

మిగతా 2లో...

హైదరాబాద్‌లో నవంబర్ 1 నుంచి గ్రీన్ ట్యాంకర్ల సేవలు ప్రారంభం

హైదరాబాద్, (నమస్తే హైదరాబాద్): నవంబర్ ఒకటో తేదీ నుంచి హైదరాబాద్‌లో గ్రీన్ ట్యాంకర్ల సేవలు ప్రారంభిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ప్రకటిం చారు. తాగునీరు అవసరం లేని పనులకు శుద్ధి చేసిన నీటినే వాడాలని సూచించారు. రాష్ట్ర సచివాలయంలో హైదరాబాద్‌లో తాగునీటి సరఫరాపై సీఎస్ సంజయ్ జాజు సమీక్షా సమావేశం

మిగతా 2లో...

అఖండ భారత నిర్మాత,
జాతి ఉక్కు మనిషి

న్యూ ఢిల్లీ : ఉక్కుమనిషి, మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ఘనంగా నివాళి అర్పించారు. గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో ఉన్న పటేల్ భారీ విగ్రహం 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ' వద్ద ప్రధాని పుష్పాంజలి ఘటించారు. దేశ సమగ్రతకు, భారతజాతి నిర్మాణానికి ఆయన చేసిన సేవలను మోదీ కొనియాడారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పాటు పలువురు ఇతర ప్రముఖులు పటేల్‌కు పుష్పాంజలి ఘటించారు.అఖండ భారత్ రూపశిల్పి, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దృఢమైన దేశ నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేశారని ప్రధాని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు. దేశ సేవలో భాగంగా పటేల్ చేసిన త్యాగం, అంకితభావం,

ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి గొప్ప ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మోదీ పోస్ట్ చేశారు."సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా, అఖండ భారత నిర్మాత, జాతి ఉక్కు మనిషికి హృదయపూర్వక వందనాలు. బలమైన భారతదేశ నిర్మాణానికి ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు. దేశ సేవలో ఆయన చేసిన త్యాగం, అంకితభావం ఆత్మనిర్భర భారతదేశ నిర్మాణానికి స్ఫూర్తిగా నిలుస్తాయి."

– ప్రధాని మోదీఆధునిక భారత రూపశిల్పి: రాష్ట్రపతి ముర్మురాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళులర్పించారు. రాష్ట్రపతి భవన్‌లోని

మిగతా 2లో...

ఎల్ నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ
తాగు నీటి ఏర్పాట్లకు ప్రత్యేక నిధులు

హైదరాబాద్, అక్టోబర్ 31:(నమస్తే హైదరాబాద్): ఎల్ నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ తాగు నీటి ఏర్పాట్లకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క వెల్లడించారు. శనివారం హైదరాబాద్‌లో గ్రామీణ ప్రాంతాల్లో తాగు నీటి సరఫరాపై ఇంజినీర్లతో మంత్రి సీతక్క టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సింగూరు ప్రత్యామ్నాయ తాగు నీటి అవసరాలకు రూ.120 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు ప్రత్యేక నిధులు విడుదల చేస్తామని మంత్రి సీతక్క చెప్పారు. ఇతర జిల్లాల్లో తక్షణ తాగు నీటి అవసరాల కోసం రూ. కోటి చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. అలాగే తాగు నీటి సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. నీటి ఎద్దడి ప్రాంతాల్లో బోరు బావులను అద్దెకు తీసుకుని..

మిగతా 2లో...

రామాంతపూర్ పెద్ద చెరువు వద్ద
నిర్మాణాల కూల్చివేత

- చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయని తెలిపిన అధికారులు
- 40 ఏళ్లుగా పన్నులు కడుతున్నామంటున్న యజమానులు
- అధికారుల చర్యలపై హైకోర్టును ఆశ్రయించిన బాధితులు

హైదరాబాద్:(నమస్తే హైదరాబాద్): హైదరాబాద్‌లోని రామాంతపూర్‌లో ఉన్న పెద్ద చెరువు వద్ద ఉద్రిక్తత నెలకొంది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న నిర్మాణాలను 'హైడ్రా' అధికారులు కూల్చివేశారు. చెరువు స్థలాన్ని ఆక్రమణల నుంచి కాపాడే చర్యల్లో భాగంగా ఈ కూల్చివేతలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఎఫ్‌టీఎల్ ప్రాంతంలో ఉన్న ఓ భారీ షెడ్డును

మిగతా 2లో...

ఏపీ వ్యాప్తంగా ప్రారంభమైన ఎన్నికల సామగ్రి పంపిణీ..
నేడు పోలింగ్

అమరావతి:(నమస్తే హైదరాబాద్): ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. రేపు జరగనున్న పోలింగ్ కోసం ఈ ఉదయం నుంచే ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా నియమించిన పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పంపిణీ కేంద్రాలకు చేరుకుని బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రిని అందుకుంటున్నారు. రాష్ట్రంలోని 13 నగరపాలక సంస్థలు, 87 పురపాలక, నగర పంచాయతీలతో సహా మొత్తం 100 పట్టణ స్థానిక సంస్థల్లో రేపు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. మొత్తం 6,669 మంది అభ్యర్థులు బరిలో నిలవగా, 4,372 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా

మిగతా 2లో...

ఐడీబీఐ బ్యాంక్ ప్రైవేటీకరణపై కేటీఆర్ ప్రశ్నలు..
కేంద్రం పనితీరుపై ఫైర్

హైదరాబాద్, అక్టోబర్ 31: (నమస్తే హైదరాబాద్): ఐడీబీఐ బ్యాంక్ ప్రైవేటీకరణలో కేంద్రం పనితీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. బ్యాంక్ ప్రైవేటీకరణలో కేంద్రం పారదర్శకతను పాటించడం లేదని ఆరోపిం చారు.'ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ రంగ బ్యాంకులు దేశ సంపద. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. ఐడీబీఐ బ్యాంక్ విలువను తక్కువగా అంచనా వేస్తున్నారన్న వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. బిడ్లు రిజర్వ్ ధర కంటే తక్కువగా వచ్చినప్పుడు నిబంధనలు, వాల్యుయేషన్ విధానాలను ఎందుకు మార్చారు? హైదరాబాద్‌లోని విలువైన భూములతో పాటు ఐడీబీఐకి ఉన్న కీలకమైన రియల్ ఎస్టేట్ ఆస్తుల విలువను పూర్తిస్థాయిలో లెక్కలోకి తీసుకున్నారా? ఐడీబీఐ ఉద్యోగులు లేవనెత్తుతున్న అభ్యంతరాలు, ఆందోళనలను కేంద్ర ప్రభుత్వం

మిగతా 2లో...

జనరల్ న్యూస్

నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం..!

NAMASTHE HYDERABAD తెలుగు దిన పత్రిక RNI No: APTEL/2012/45237

ఆదివారం 01-11-2026

సంపాదకీయం

'సర్' లోపాలపై సుప్రీం అసహనం

ఎట్టకేలకు కోట్లాదిమంది ఓటర్లు, లక్షలాదిమంది యువత, ప్రతిపక్షపార్టీలు గత ఏడాదికిపైగా ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ లోని అవకతవకలపై చేస్తున్న న్యాయపోరాటం సుప్రీం కోర్టు పరిగణనలోకి రావడం చెప్పుకోదగిన అంశం. ఈ ప్రక్రియ అన్యాయమైనది, చట్టవిరుద్ధమైనది, రాజ్యాంగ విరుద్ధమైనది, ప్రజాస్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకమైనదని ఓటర్లు, యువత, ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. సుప్రీం కోర్టు ఇదే విధంగా ముందుగానే స్పందించి ఉంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాడుతున్న వారికి ఎదురైన ఎన్నో ఇబ్బందులు, అనవసరమైన బాధలు తప్పి ఉండేవి. అంతేకాకుండా ఈ కాలంలో జరిగిన ఎన్నికలు ప్రజల నిజమైన అభిప్రాయాన్ని, వారు తమ పాలకులుగా ఎవరిని ఎన్నుకోవాలనుకుంటున్నారో వారి నిర్ణయాలను మరింత కచ్చితంగా ప్రతిబింబించి ఉండేవి.ఢిల్లీలో చేపట్టిన 'సర్' ప్రక్రియకు సంబంధించి దాఖలైన పిటీషన్‌పై బుధవారం విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వం లోని ధర్మాసనం ఎన్నికల సంఘాన్ని కొన్ని కీలక ప్రశ్నలు అడిగింది. ఇప్పటికే ఓటరుగా నమోదైన వ్యక్తి ఏ కారణం చేతనో ఎన్యుమరేషన్ ఫారాన్ని తిరిగి ఎన్నికల సంఘానికి సమర్పించకపోతే అతని ఓటు హక్కును శాశ్వతంగా రద్దు చేస్తారా? ఓటరు జాబితా నుంచి తొలగించిన వ్యక్తులను మళ్లీ ఫారం 6 నింపి కొత్త ఓటర్లుగా దరఖాస్తు చేసుకోవాలని కోరడం తప్పు కాదా? ఎవరైనా ఓటరు తన నివాసం చిరునామా మార్చుకుంటే ఆ కొత్త చిరునామా వివరాలను మాత్రమే తెలియజేసే అవకాశం ఎందుకు ఇవ్వకూడదు? ఎన్యూమరేషన్ ఫారాలను సమయానికి సమర్పించలేదని ఓటర్ల జాబితానుంచి తొలగించబడిన వ్యక్తులు, ఆ తర్వాత అదే ఫారాలను సమర్పించే అవకాశం ఎందుకు కల్పించకూడదు? అని అభ్యంతరాలు లేవదీసింది.అలాగే చట్టం నిర్దేశించిన పరిధిని మించి ఫారం6 లో మార్పులు చేయడానికి ఎన్నికల సంఘానికి ఏ అధికారం ఉందని నిలదీసింది. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా, ఢిల్లీ లోని మొత్తం 1.45 కోట్ల మంది ఓటర్లలో సుమారు 47లక్షల మంది పేర్లు ముసాయిదా ఓటర్ల జాబితానుంచి తొలగించబడ్డాయి. ఈ 47లక్షల మంది ఓటర్లను తిరిగి సంప్రదించేందుకు, వారి వివరాలను నిర్ధారించేందుకు ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని సుప్రీం కోర్టు ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ప్రస్తుత ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) విధానంలో లోపం ఏమిటంటే ఓటర్ల నమోదు బాధ్యతను ప్రభుత్వం నుంచి ఓటర్ల బాధ్యతగా మార్చడం. ఒక వ్యక్తి కేవలం నివాసం మాత్రమే మార్చుకున్నా ఓటర్ల జాబితానుంచి అతని పేరును తొలగించేస్తున్నారు.బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితానుంచి తొలగించిన పేర్లలో 55% మంది 'చిరునామా మార్చుకున్నారు', లేదా 'అందుబాటులో లేరు' అనే కారణాలతో తొలగించబడ్డారు. ఈ పరిస్థితి సర్ మూడో దశలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 72 శాతానికి పెరిగింది. ఇవే కారణాలతో కర్ణాటకలో సుమారు 84లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించారు. అయితే అభ్యంతరాలు, క్లెయిమ్‌ల దశలో కొత్త ఓటర్లతో కలిపి నికరంగా కేవలం 8.2లక్షల మందిని మాత్రమే జాబితాలో తిరిగి చేర్చారు. నివాసం మార్చుకున్న ఓటర్లను కొత్త ఓటర్లుగా మళ్లీ దరఖాస్తు చేసుకోమని కోరడం వల్ల ఎన్నికల సంఘం చారిత్రాత్మక లక్షమైన ఓటు హక్కును విస్తరించే విధానం దెబ్బతింటుంది. 2002 03లో ఓటర్ల జాబితా సవరణ సమయంలో ఓటర్లు నివాసం మార్చుకుంటే ఆ కొత్త నివాసానికి అధికారులు వెళ్లి అక్కడే ఓటర్లుగా నమోదు చేసేవారు.అదే సమయంలో వారి పాత ఓటరు నమోదు వివరాలను ముఖ్య ఎన్నికల అధికారి సమన్వయం చేసి సరిచూసేవారు. గతంలో ప్రభుత్వం, ఎన్నికల అధికారులు ఓటర్లను గుర్తించి వారి పేర్లను జాబితాలో చేర్చే బాధ్యత తీసుకునేవారు. కానీ ఇప్పుడు సర్ విధానంలో ఓటర్లే తమ పేర్లను తిరిగి నమోదు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఓటర్ల అర్హతను వారి కుటుంబ సభ్యుల సంఖ్య లేదా ఓటరుకు, వారి తల్లిదండ్రులకు మధ్య ఉన్న వయస్సు వ్యత్యాసం ఆధారంగా నిర్ణయించాలని ఏ చట్టం లేదా నిబంధన చెప్పడం లేదు.కానీ ఎన్నికల సంఘం ఇలాంటి అంశాల ఆధారంగా కొన్ని అసంబద్ధమైన, కంప్యూటర్ అల్గారిథమ్‌ల ఆధారిత 'తార్కిక వ్యత్యాసాల తనిఖీలను' చేపట్టింది. పశ్చిమబెంగాల్‌లో ఇలాంటి తనిఖీల కారణంగా 22లక్షల మంది ఓటు హక్కును కోల్పోవడం అత్యంత బాధాకరం. వీరంతా తమకు న్యాయం చేయాలని కోరుతూ కోర్టు ట్రిబ్యునళ్లను ఆశ్రయించారు.అలాగే ఢిల్లీలో ముస్లింలను ఇతరులతో పోలిస్తే ఎక్కువ సంఖ్యలో అనుమానాస్పద ఓటర్లుగా గుర్తించారు. ఓటర్ల అర్హతను నిర్ణయించడానికి ఎన్నికల సంఘం అనుసరిస్తున్న 'తార్కిక వ్యత్యాసాల తనిఖీలకు చట్టబద్ధమైన ఆధారం ఉందా లేదా అనే విషయాన్ని కోర్టు తేల్చాలి. కోర్టు కేవలం ఓటరు నమోదు గడువును పొడిగించడం, ప్రాంతాల వారీ ముద్రించిన ఓటర్ల జాబితాలను ప్రదర్శించడం వంటి తాత్కాలిక పరిపాలనా పరిష్కారాలను మాత్రమే సూచించకూడదు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది. లక్షలాది మంది ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయారని ఆరోపణలు ఎదురవుతున్న నేపథ్యంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని ఓటు హక్కును కాపాడాలని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై ఇంత తీవ్రమైన దెబ్బకొట్టిన ఎన్నికల సంఘాన్ని, ఆ సంఘాన్ని నిర్వహిస్తున్న బాధ్యులైన అధికారులను జవాబుదారీగా నిలబెట్టాలన్న అభిప్రాయం ఓటర్లలో కనిపిస్తోంది. అలాగే ప్రస్తుత ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను రద్దు చేసి, మొదటి నుంచి మళ్లీ ఈ ప్రకియను ప్రారంభించాలన్న వాదన వినిపిస్తోంది.



(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో బ్యాలెట్....

మాట్లాడారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు 2004లో చనిపోతే ఆయన ఓటు ఇంకా ఉందని, తొలగించాలా? వద్దా అని ప్రశ్నించారు. ఈ దేశం కాని వాళ్లు అక్రమంగా వలస వచ్చి ఓటర్గా నమోదు చేసుకుని ఈ దేశ రాజకీయాలను శాసిస్తామంటే ఊరుకోవాలా అని ధ్వజమెత్తారు. పశ్చిమ బెంగాల్‌లో 50 ఏళ్లుగా అధికారంలోకి ఎందుకు రాలేదని ప్రశ్నించారు.ఆ రాష్ట్రాల్లో ఓడిపోయారు..సిక్కింలో 1975లో రాష్ట్ర హోదా పొందినప్పటి నుంచి ఒక్కసారి కూడా అధికారంలోకి కాంగ్రెస్ రాలేదని బండి సంజయ్ గుర్తుచేశారు. యూపీలో 37 ఏళ్లుగా, బీహార్‌లో 36 ఏళ్లుగా, త్రిపురలో 34 ఏళ్లుగా, గుజరాత్‌లో 31 ఏళ్లుగా కాంగ్రెస్ అధికారంలోకి రానేలేదని స్పష్టం చేశారు. ఒడిశా, జార్ఖండ్‌లో 26 ఏళ్లుగా, మధ్యప్రదేశ్, నాగాలాండ్‌లో 23 ఏళ్లుగా, గోవాలో 14 ఏళ్లుగా కాంగ్రెస్‌కు అధికారం అందని ద్రాక్షగానే మిగిలిపోయిందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్, హరియాణా, మహారాష్ట్రలో 12 ఏళ్లుగా, అరుణాచల్ ప్రదేశ్, అస్సాంలో పదేళ్లుగా, మణిపూర్, ఉత్తరాఖండ్‌లో 9 ఏళ్లుగా హస్తం పార్టీ అధికారంలోనే లేదని చెప్పుకొచ్చారు. మేఘాలయ, మిజోరాంలో 8 ఏళ్లుగా, పంజాబ్‌లో 4 ఏళ్లుగా కాంగ్రెస్ అధికారంలోకి ఎందుకు రాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. 2014 నుంచి కాంగ్రెస్ ఓడిపోతూనే ఉందని అన్నారు.

ఓడిపోతే ఈవీఎంలపైనా కాంగ్రెస్ విష ప్రచారం..

కేరళం, తెలంగాణ, కర్ణాటకలో ఈ ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ఎలక్షన్ జరిగితే కాంగ్రెస్ గెలిచిందని బండి సంజయ్ ప్రస్తావించారు. ఓడిపోతే ఈవీఎంలపైనా విష ప్రచారం చేయడం కాంగ్రెస్‌కే చెల్లిందని ధ్వజమెత్తారు. ఈవీఎంలతో తొలిసారి ఎన్నికలకు వెళ్లిందే రాజీవ్ గాంధీ హయాంలో అని గుర్తుచేశారు. బ్యాలెట్ ద్వారా జరిగిన ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఓడిపోయిందని చెప్పారు. అస్సాంలో బ్యాలెట్‌తో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయిందని తెలిపారు. తెలంగాణలో బ్యాలెట్ ద్వారా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఓడిపోయిందని అన్నారు. నిన్నటికి నిన్న 4 రాష్ట్రాల్లో బ్యాలెట్‌తో జరిగిన 28 ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ చిత్తుగా ఓడిపోయిందని ఎద్దేవా చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ ఏం సమాధానం చెబుతుందని బండి సంజయ్ ప్రశ్నించారు.

'ఎలాంటి సాయానికైనా సిద్ధం'

ఏపీ డిస్కంలకు చెందిన 4,400 మంది సిబ్బంది విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో ఉన్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.నరసాపురం డివిజన్ పాలకొల్లు సెక్షన్ పరిధిలోని అదర్యపాలెంలో 11 కేవీ విద్యుత్ లైన్లను విద్యుత్ సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. వరి పొలాలు, లోతైన చేపల చెరువుల్లోకి దిగి ప్రతికూల పరిస్థితులను కూడా లెక్కచేయకుండా శ్రమిస్తున్నారు. పునరుద్ధరణ పనుల్లో శ్రీ సత్యసాయి పుట్టపర్తి సర్కిల్, హిందూపురం డివిజన్ లైన్‌మెన్లు సేవలందిస్తున్నారు. మడకశిర సబ్ డివిజన్ పరిధిలోని అగళి సెక్షన్ అధికారుల బృందం ఆధ్వర్యంలో యుద్ధప్రాతిపదికన విద్యుత్ పనులు సాగుతున్నాయి.

'ఢిల్లీ మార్చ్'కు రాహుల్ పిలుపు

కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఎన్నికల కమిషన్ కలిసి భారత ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్న తీరుపైనే ఈ నిరసన చేపడుతున్నట్లు రాహుల్? పేర్కొన్నారు. ర్యాలీలో పాల్గొనేందుకు ప్రజలు ఢిల్లీకి రాకుండా అడ్డుకునేందుకు అమిత్ షా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.
మరోవైపు, రాహుల్?గాంధీ పోస్టుపై స్పందించిన ఢిల్లీ పోలీసులు, కన్నాట్ ప్లేస్ నుంచి మార్చ్ ప్రారంభించడానికి ఎటువంటి దరఖాస్తు అందలేదని పేర్కొన్నారు. అదే సమయంలో ఎంపీలు, రాజకీయ నాయకులు తమ ప్రైవేట్ వాహనాల్లో కాన్స్టిట్యూషన్ క్లబ్‌కు, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసానికి వెళ్లడానికి ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు. అలాగే, గతంలో నిరసనలకు వేదికైన జంతర్ మంతర్? ఎలాంటి కార్యక్రమాలు తలపెట్టరాదని ఇదివరకే ప్రకటించారు.

ఢిల్లీలో ట్రాఫిక్ ఆంక్షలు

ఇండి కూటమి ర్యాలీ నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా రాంలీలా మైదానంలో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. సెంట్రల్ డిస్ట్రిక్ట్ సహా పలు ఢిల్లీ పోలీస్ విభాగాలకు చెందిన సిబ్బంది, అదనంగా పారామిలిటరీ బలగాలను రంగంలోకి దించుతున్నారు. అలాగే ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సెంట్రల్ ఢిల్లీలోని కీలకమార్గాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు. ట్రాఫిక్ పరిస్థితిని బట్టి, సెంట్రల్ ఢిల్లీలోని నేతాజీ సుభాష్ మార్గ్ టి-పాయింట్, రాజ్‌ఘాట్, ఢిల్లీ గేట్, ఐటీఓ ఎ-పాయింట్, అజ్మేరీ గేట్ రెడ్ లైట్, రంజీత్ సింగ్ ఫ్లైఓవర్, ఝుండేవలన్ రౌండ్అబౌట్, తుర్క్‌మన్ గేట్, మిర్దార్డ్ చౌక్‌తో సహా కీలక కూడళ్లలో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని తెలిపారు. రైలు ప్రయాణికులు ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచించారు.ఇండి కూటమి తలపెట్టనున్న ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొనడానికి ప్రజలు ఢిల్లీకి తరలివస్తున్నారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్? పేర్కొన్నారు. "ఏది ఏమైనా, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ర్యాలీ చేపడతాం. దేశం నలుమూలల నుంచి జనం అధిక సంఖ్యలో ఢిల్లీకి బయలుదేరారు. ఢిల్లీ ఇప్పటివరకు చూసిన అతిపెద్ద ర్యాలీల్లో ఇది ఒకటిగా నిలుస్తుంది" అని మీడియాతో చెప్పారు. ఇదిలా ఉండగా, పార్లమెంట్ ప్రత్యేక సమావేశానికి సంబంధించి అమిత్ షా చేసిన ప్రకటనపై కూడా వేణుగోపాల్ స్పందించారు. సీఈసీ జ్ఞానేశ్? కుమార్‌పై అభిశంసన తీర్మానం నోటీసును తిరస్కరించడంపై వేణుగోపాల్? మండిపడ్డారు. 100 మందికి పైగా పార్లమెంట్? సభ్యులు సంతకాలు చేసినందుకు ఆ నోటీసును పరిశీలనకు స్వీకరించి ఉండాల్సిందన్నారు. ఆ తీర్మానాన్ని ఎందుకు ముందుకు సాగనివ్వలేదని ప్రశ్నించారు.ఇదిలా ఉండగా, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్? కుమార్ అభిశంసన కార్యక్రమాన్ని, శనివారం మధ్యాహ్నం 3:30 గంటలకు మల్లికార్జున ఖర్గే నివాసంలో నిర్వహించేందుకు ఇండియా కూటమి నాయకులు సన్నద్ధమయ్యారు. వాస్తవానికి శుక్రవారమే నిర్వహించాల్సిన ఈ కార్యక్రమం వర్షం కారణంగా వాయిదా పడింది. సీనియర్ నాయకులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

తెలంగాణలో క్రాప్ హాలిడేపై

365 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించి, రైతన్నలకు అండగా తమ ప్రభుత్వం ఉందని స్పష్టం చేశారు. ఖరీఫ్ పంటలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాన్నామని చెప్పారు. అన్నదాతలకు కనీస మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తోందని తెలిపారు. రైతన్నలను నష్టాల నుంచి కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు దీర్ఘకాలిక ఆదాయం వస్తోందని.. ప్రభుత్వ ప్రోత్సాహకాలు కల్పిస్తోందని వెల్లడించారు. నవంబర్ నుంచి మార్చి వరకు మొత్తం 35.21 లక్షల ఆయిల్‌పామ్ మొక్కలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. రైతన్నలు ఆయిల్‌పామ్ సాగు వైపు మొగ్గు చూపాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్‌లో నవంబర్ 1 నుంచి

నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.
గ్రీన్ ట్యాంకర్ల బుకింగ్ కోసం ప్రత్యేక మొబైల్ యాప్..
ఞూ నీటి నాణ్యతపై నిరంతర పర్యవేక్షణకు సీఎస్ సంజయ్ జాజు ఆదేశాలు జారీ చేశారు. శుద్ధి చేసిన నీటి సరఫరాపై రోజువారీ నివేదిక ఇవ్వాలని ఎవీఔూాదీ ఎండీని ఆదేశించారు. మిషన్ భగీరథ అదనపు 40 వీ+ఐ నీటి పథకం నవంబర్ 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని మార్గనిర్దేశం చేశారు. విలీనమైన పట్టణ స్థానిక సంస్థలకు వచ్చే ఏడాది ఆగస్టు వరకు బల్క్ వాటర్‌ను సరఫరా చేయాలని సూచించారు. గ్రీన్ ట్యాంకర్ల ద్వారా డిమాండ్ మేరకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. గ్రీన్ ట్యాంకర్ల బుకింగ్ కోసం ప్రత్యేక మొబైల్ యాప్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. నీటి వినియోగాన్ని 20 శాతం తగ్గించడమే సేవ్ వాటర్ క్యాంపెయిన్ లక్ష్యమని సీఎస్ సంజయ్ జాజు పేర్కొన్నారు.

అఖండ భారత నిర్మాత,

గంతంత్ర మండపంలో పటేల్? చిత్రపటానికి పూలమాల వేశారు. స్వాతంత్ర్య సమరంలో యోధుడిగా, ఆధునిక భారతదేశ ప్రధాన రూపశిల్పిగా ఆయన సేవలను కొడియాడారు. దేశ ఏకీకరణతో పాటు పటిష్టమైన పరిపాలనా వ్యవస్థ ఏర్పాటులో పటేల్ చారిత్రాత్మక పాత్ర పోషించారని తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రతకు ఆయన అందించిన అసమాన సేవలకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఆయన జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా నిర్వహిస్తున్నామని రాష్ట్రపతి పేర్కొన్నారు. పటేల్ జీవితం, ఆదర్శాల నుంచి స్ఫూర్తి పొందాలని పౌరులకు సూచించారు.దేశాన్ని ఏకం చేసిన నాయకుడు: అమిత్ షాసర్దార్ పటేల్ జయంతి సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. సంస్థానాలుగా విడిపోయిన దేశాన్ని తన దూరదృష్టితో ఏకం చేసి బలమైన భారతదేశానికి పునాది వేశారని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. అఖిల భారత సర్వీసులను స్థాపించడం ద్వారా దేశ పరిపాలనా వ్యవస్థకు పటిష్టమైన పునాది వేశారని తెలిపారు. పటేల్‌కు కోట్లాది వందనాలు సమర్పిస్తున్నట్లు పేర్కొన్న అమిత్ షా, జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఖేడా, బర్డోలీ సత్యాగ్రహాల ద్వారా రైతుల హక్కుల కోసం పటేల్ చేసిన పోరాటం ప్రజాసేవ, నాయకత్వానికి సాటిలేని ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు. దేశ ప్రయోజనాలకే ఎల్లప్పుడూ అత్యున్నత స్థానం ఇచ్చిన ఆయన త్యాగం, అంకితభావం, దేశభక్తి ప్రతి పౌరుడికీ స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' నిర్మాణంలో పటేల్ ఆశయాలు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.

ఢిల్లీలో ప్రముఖుల నివాళులు

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఢిల్లీలోనూ పలువురు ప్రముఖులు ఆయనకు పుష్పాంజలి ఘటించారు. రాష్ట్రపతి భవన్‌లోని గంతంత్ర మండపంలో రాష్ట్రపతి ముర్ము నివాళులర్పించగా, సర్దార్ పటేల్ చౌక్‌లో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరణ్‌జిత్ సింగ్ సంధు, ముఖ్యమంత్రి రేఖా గుప్తా, బీజేపీ ఎంపీ బాన్సురి స్వరాజ్ పుష్పాంజలి ఘటించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న 'జాతీయ ఐక్యతా దినోత్సవం'గా నిర్వహిస్తోంది. దేశ సమైక్యత కోసం ఆయన చేసిన కృషిని ఈ రోజున గుర్తు చేసుకుంటారు.

ఎల్ నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ

ద
ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరాకు ఏర్పాట్లు చేయాలని వారికి సూచించారు.చేతి పంపులు, బావులు, స్థానిక నీటి వనరులను ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఇంజనీర్లకు మంత్రి సీతక్క స్పష్టం చేశారు. అలాగే రిజర్వాయర్లలో నీటి నిల్వలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పురోగతిలో ఉన్న ఇంకుడు గుంతలు, మ్యాజిక్ పిట్ (ఘీుస్త్రఅఎ ాఞుఎ ాఞ్) నిర్మాణాలు రెండు రోజుల్లో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎల్ నినో, నీటి పొదుపుపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు మంత్రి సీతక్క వివరించారు.

ఐడీబీఐ బ్యాంక్ ప్రైవేటీకరణపై కేటీఆర్ ప్రశ్నలు..

ఎందుకు పట్టించుకో వడం లేదు? గొప్ప పేరున్న ప్రభుత్వ రంగ బ్యాంకును ప్రైవేట్ సంస్థకు అప్పగించే ముందు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన సమాధానాలు చెప్పాలి. పారదర్శకతను ఎందుకు పాటించడం లేదు? బ్యాంక్ ప్రైవేటీకరణలో ఇంత తొందర ఎందుకు?' అని కేటీఆర్ నిలదీశారు.

ఏపీ వ్యాప్తంగా ప్రారంభమైన ఎన్నికల సామగ్రి పంపిణీ..

చూసేందుకు 36,351 మంది పోలీసు సిబ్బందితో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇందులో 671 కేంద్రాలను అత్యంత సమస్యాత్మకమైనవిగా, 1,233 కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించి అదనపు భద్రతను కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. "ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించాలని లేదా ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయాలని చూసినా కఠిన చర్యలు తీసుకుంటాం. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి క్షేత్రస్థాయిలో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాం" అని ఆయన స్పష్టం చేశారు.నవంబర్ 2న అవసరమైన చోట రీ-పోలింగ్ నిర్వహించి, నవంబర్ 3న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు.

రామాంతపూర్ పెద్ద చెరువు వద్ద

అధికారులు తొలగించారు. అధికారుల చర్యలతో తాము తీవ్రంగా నష్టపోయామని ఆస్తుల యజమా నులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 40 ఏళ్లుగా తాము క్రమం తప్పకుండా పన్నులు, విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నామని వారు తెలిపారు. గత మూడు రోజులుగా అధికారులు సర్వేలు నిర్వహిస్తున్నారని, ఈ నేపథ్యంలోనే తాము హైకోర్టును ఆశ్రయించామని బాధితులు వివరించారు.ముందుగా చెరువు ఎఫ్‌టీఎల్ హద్దులను స్పష్టంగా నిర్ణయించాలని, ఆ తర్వాతే చట్టపరమైన తమ భూములపై చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గతంలోనూ ఇదే చెరువు పరిధిలో కూల్చివేతలు చేపట్టి, కొంత భూమిని పునరుద్ధరణ పనుల కోసం అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

ఉప్పల్‌లో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

--- మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నివాళులు

ఉప్పల్, అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్): భారత మాజీ ప్రధానమంత్రి, దివంగత ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను ఉప్పల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వే ఆఫ్ ఇండియా వద్ద ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, ఆమెకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశ సమగ్రత, ఐక్యత, అభివృద్ధి కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి, బజారు జగన్నాథ్ గౌడ్, జలీల్ పాషాతో పాటు ఉప్పల్, హబ్సిగూడ, రామంతాపూర్, వెంకట్ రెడ్డి నగర్, హెచ్ఎంటీ నగర్, మల్లాపూర్, శక్తి సాయి నగర్, చిల్కానగర్ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.డివిజన్ అధ్యక్షులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్, అకిటి ఆగం రెడ్డి, నల్లవెల్లి మహేంద్ర ముదిరాజ్, కంది శ్రావణ్ రెడ్డి, నామ్ రాజిరెడ్డి, జమీల బేగం, మహేష్ యాదవ్, ఎస్వీ కిట్టు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి, లింగంపల్లి రామకృష్ణ, ఎండీ రఫీక్, గణేష్ నాయక్, అశ్వద్ధామ రెడ్డి, సాయి కిరణ్ గౌడ్, రాజేష్ ముదిరాజ్, బాలరాజు గౌడ్, తుమ్మల దేవి రెడ్డి, వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఖాజా భాయ్, ప్యాట మురళి ముదిరాజ్, బొక్క సురేష్, బొట్టు రాజేష్, గంగపుత్ర భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, అలుగుల అనిల్, సల్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గొరిగె మహేష్, కృష్ణారెడ్డి, రామ్ రెడ్డి, శ్రీహరి, పూజారి హనుమంతు, మాశెట్టి రాఘవేంద్ర, సుమన్ కృష్ణారెడ్డి, కుమార్, జనగాం రామకృష్ణ, సుధాకర్, తుమ్మల రాజేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అన్వార్ పాషా, ఆఫ్జాల్ భాయ్, సతీష్ ముదిరాజ్, విజయ్ కుమార్, సత్యనారాయణ, తోకట రాజు, బజార్ నవీన్ గౌడ్, మోహన్ నాయక్, నాగూర్ భాషా తదితరులు పాల్గొన్నారు.అలాగే బాలరాజ్, రాజన్న, రాజిరెడ్డి, నాగేశ్వర్ రావు, ముత్యాల జంగయ్య, చింటూ, అరుణ్ సాయి, సంధ్యా రాణి, అంబిక, సత్తన్న, భాస్కర్, షాగా శ్రీధర్, ప్రశాంత్ రెడ్డి, వాసు నాయక్, చింతకింది శ్రీనివాస్, సురేష్ యాదవ్, ఎంబీ రాఘవేంద్ర ప్రసాద్, అజీజుద్దీన్, సాయికుమార్, బాబురావు, సాయికిరణ్, నందన్ రాజ్, మహేందర్, శంకర్, అస్లం, ముక్తార్, సుభారెడ్డి, రాజేందర్ రెడ్డి, కిరణ్, శ్రీరాములు, సందీప్ భూషత్, తూర్పాటి జంగయ్య, జగదీష్, రాము గౌడ్, పల్లె రమేష్, శేఖర్, పిట్టల సాయిలు, సోను గౌడ్, నవాబ్, బాబు, ఫహీమ్, సురేందర్, ఈశ్వరి, గీత, విజయ, శోభ, సమత తదితరులు హాజరయ్యారు.డివిజన్ యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్, బీసీ సెల్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇందిరాగాంధీకి నివాళులర్పించారు.

జాతీయ ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం

---బీజేపీ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్

రామంతాపూర్, అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్): భారతదేశ ఉక్కు మనిషి, దేశ తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి, జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని రామంతపూర్‌లో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. రామంతపూర్ మెయిన్ రోడ్డులోని పటేల్ విగ్రహానికి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బీజేపీ ఓబీసీ ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా జగన్ యాదవ్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి జాతీయ సమైక్యతకు బలమైన పునాది వేశారని కొనియాడారు. పటేల్ దృఢ సంకల్పం, సమర్థ నాయకత్వం, దేశభక్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా, బీజేపీ నాయకులు రేవు నరసింహ కురుమ, తాళ్ల బాలకృష్ణ గౌడ్, చెల్లోజు ఎల్లా చారి, పలుగుల అంజయ్య పటేల్, బొడ్డుపల్లి ముత్యం, పూజారి సోమయ్య, ఉపేందర్ యాదవ్, తమ్మలి రవి, నాసు సతీష్, శివ గౌడ్, అశోక్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారి ప్రత్యేక చొరవతో మురుగునీటి డైవర్షన్ పనులు పునఃప్రారంభం!

----పటేల్ కుంట చెరువులోకి ఇక మురుగునీరు చేరదు

నాచారం, అక్టోబర్ 31(నమస్తే హైదరాబాద్): పటేల్ కుంట చెరువులోకి చాలా రోజులుగా నిలిచిపోయిన వచ్చే మురుగునీటిని డైవర్షన్ పైపులైన్ ద్వారా చెరువు బయటకు మళ్లించే పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు పునఃప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ఇరిగేషన్ అధికారులతో కలిసి పటేల్ కుంట చెరువు వద్ద నిర్మించిన సీవరేజ్ డైవర్షన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ డైవర్షన్ పనులు పూర్తయితే చెరువులోకి మురుగునీరు చేరకుండా నివారించవచ్చని, కేవలం వర్షపు నీరు మాత్రమే చెరువులోకి చేరేలా అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.అదేవిధంగా, ఇప్పటికే చెరువు కట్టపై ఉన్న 2.5 ఎం ఎల్ డి. సామర్థ్యం కలిగిన ఎస్ టి పి కి అదనంగా మరో 5 ఎం ఎల్ డి సామర్థ్యంతో నూతన ఎస్ టి పి నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయని, తద్వారా శుద్ధి చేసిన నీటిని మాత్రమే చెరువులోకి విడుదల చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.త్వరలోనే చెరువులో పేరుకుపోయిన పూడికను తొలగించి, హెచ్ఎంటీ నగర్ చెరువు తరహాలో పటేల్ కుంట చెరువును కూడా సుందరీకరించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానిక బస్తీ వాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్, ఇరిగేషన్ ఈఈ మల్లేష్, డీఈ సాయి సుధాకర్, ఏఈ రాఘవేంద్ర, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్థానిక బస్తీ వాసులు పాల్గొన్నారు.

నాచారంలో ఎంఎల్‌సీ ఓటరు నమోదు కేంద్రాన్ని సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నాచారం, అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్): నాచారం డివిజన్‌లో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించారు.
ఈ సందర్భంగా ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించి, నమోదు కోసం వచ్చిన పట్టభద్రులతో మాట్లాడారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఓటు హక్కు ఎంతో కీలకమని, ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా ప్రతి ఒక్కరూ ముందస్తుగా నమోదు చేసుకోవాలని కోరారు.
అలాగే ఓటరు నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్న మెడల మల్లికార్జున్ గౌడ్ మరియు నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పట్టభద్రులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఈ క్రమంలో మియాపూర్, కొండాపూర్ డివిజన్ల పరిధిలో మొత్తం రూ.16.88 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మాజీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్,హమీద్ పటేల్ లతో కలిసి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు.మియాపూర్ డివిజన్ పరిధిలోని బీకే ఎన్‌క్లేవ్, మయూరి నగర్, నడిగడ్డ తండా, ఎస్ఎంఆర్ హైలాండ్, శ్రీల గార్డెన్, శ్రీ లక్ష్మీనగర్ కాలనీల్లో రూ.13.82 కోట్ల అంచనా వ్యయంతో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, వరద నీటి కాల్వలు, ఫుట్‌పాత్‌లు, పైప్‌లైన్ నిర్మాణ పనులకు మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్ బి బ్లాక్, మార్తాండ్ నగర్, గోల్డెన్ తులిప్, మాధవ హిల్స్ ఫేజ్-1 కాలనీల్లో రూ.3.06 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,మార్గదర్శకత్వంలో, మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వరద నీటి కాల్వల నిర్మాణ పనులను వేగవంతం చేసి వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కాలనీల్లో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. అలాగే పార్కులను సుందరీకరించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిటల్ అరెస్ట్, నకిలీ పోలీసు కాల్స్, ఓటీపీ మోసాలు, నకిలీ పెట్టుబడులు, ఉద్యోగాలు, ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. అపరిచితులకు ఓటీపీ, బ్యాంకు వివరాలు వెల్లడించవద్దని, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, డీఐ నవీన్, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సైదయ్య, స్టేషన్ మాస్టర్ రాజు, సీసీఐ స్వామి, జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ నర్సింగ్ రాథోడ్, సైబర్ వారియర్ నర్సమ్మ, పోలీసు, రైల్వే సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

విశ్వశ్రీ రెసిడెన్సీ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

గీసుగొండ, అక్టోబర్ 31విశ్వశ్రీ రెసిడెన్సీ ఓనర్స్ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మావురపు విజయ భాస్కరరెడ్డి, ఉపాధ్యక్షుడిగా రుద్రోజు ప్రవీణ్, ప్రధాన కార్యదరి ్శగా రాచర్ల కుమారస్వామి, సంయుక్త కార్యదర్శిగా సయ్యద్ అహ్మద్, కోశాధికారిగా శ్రీరామోజు విద్యాసాగర్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా బి. లక్ష్మణ్, ఇంజనీర్ కంకల సదానందం, ఎం. నారాయణ, ఆడెపు నాగరాజు, ఎన్. దేవేందర్, కె. శ్రీనివాస్, కె. సత్యనారాయణ, వి. సాయికుమార్, కానోజ్ వెంక టాచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ.. నవంబర్‌లో అపార్ట్‌మెంట్‌లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. యజమానులందరూ ప్రతి నెలా 10వ తేదీలోపు నిర్వహణ రుసుమును కోశాధికారికి చెల్లించాలని కోరారు. మిషన్ భగీరథ నీటి సరఫరా తక్కువగా ఉన్న నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్‌ను కలిసి సమస్యను వివరించాలని నిర్ణయించారు.అపార్ట్‌మెంట్ అభివృద్ధికి యజమానులందరూ సహకరించాలని, సలహాలు, సూచనలు అందించాలని కోరారు. వాటిని పరిగణనలోకి తీసుకుని సమష్టిగా ముందుకు సాగుతామని తెలిపారు. గత కమిటీ అందించిన సేవలకు నూతన కమిటీ ధన్యవాదాలు తెలిపింది.

హెచ్ఎంటి నగర్‌లో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రత్యేక క్యాంపు

--- అర్హులైన పట్టభద్రులందరూ గడువులోగా నమోదు చేసుకోవాలి: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్

నాచారం, అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్): హెచ్ఎంటి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపును నిర్వహించారు. కాంక్రీట్ ప్లాజా అపార్ట్‌మెంట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ క్యాంపులో పలువురు పట్టభద్రులు తమ ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ, పట్టభద్రుల ఓటరు నమోదు చేసుకోవడానికి నవంబర్ 6 చివరి తేదీ కావడంతో అర్హత కలిగిన పట్టభద్రులందరూ గడువులోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు ఓటరుగా నమోదు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, ప్రతి పట్టభద్రుడు ఓటరు జాబితాలో తన పేరును నమోదు చేసుకుని ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య నగర్ కాలనీలో బస్తీ దవాఖాన, అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలి : ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీలో బస్తీ దవాఖాన, అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరారు. ఈ మేరకు సీనియర్ నాయకుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధికి గాంధీ విశేష కృషి చేశారని, మౌలిక వసతుల కల్పనకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో పేద, మధ్యతరగతి కుటుంబాలు అధికంగా నివసిస్తున్నందున ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే చిన్నారుల విద్య, పోషణ కోసం అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

వినతిపై ఎమ్మెల్యే గాంధీ సానుకూలంగా స్పందిస్తూ ఆదిత్య నగర్ కాలనీ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు బస్తీ దవాఖాన, చిన్నారుల సంక్షేమం కోసం అంగన్వాడీ కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాదాపూర్ డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య నగర్ కాలనీ వాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి....

నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ :
చందానగర్‌లోని డఫ్ అండ్ డమ్ పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాలను ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారిరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్లు, షార్పనర్లు, బిస్కెట్లు, పండ్లు, పాప్‌కార్న్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామస్వామి యాదవ్ మాట్లాడుతూ, దేశ ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఇందిరాగాంధీ పేదల సంక్షేమానికి, దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. వారి జీవితాలను ఆదర్శంగా తీసుకొని యువత దేశ సమైక్యత, సమగ్రత పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జాతీయ ఐక్యత, సమగ్రతకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, జనార్ధన్, వాణి, సాంబశివరావు, పాలం శ్రీను, పాఠశాల ప్రిన్సిపాల్ మెర్సీ, ఉపాధ్యాయురాలు శోభ పాల్గొన్నారు.

సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవం

నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని (రాష్ట్రీయ ఏక్తా దివస్) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. సైబరాబాద్ అడ్మిన్ డిసిపి అన్నపూర్ణ, ఐపీఎస్, పోలీసు అధికారులు, సిబ్బందితో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అడ్మిన్ డిసిపి అన్నపూర్ణ, ఐపీఎస్, మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో, దేశ సమగ్రతను కాపాడటంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన అమూల్యమైన సేవలను కొనియాడారు. దేశంలోని 562 సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో పటేల్ కీలక పాత్ర పోషించారని, తద్వారా ఐక్యమైన, బలమైన భారతదేశ నిర్మాణానికి పునాది వేశారని పేర్కొన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆదర్శ నాయకత్వం, అంకితభావం, జాతీయ ఐక్యత , సమగ్రత పట్ల ఆయన చూపిన నిబద్ధత తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని జాయింట్ సీపీ తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధుల నిర్వహణలో ఐక్యత, సమగ్రత, దేశ సేవ అనే విలువలకు కట్టుబడి పనిచేయాలని, జాతీయ సమైక్యత, సామరస్యాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సూపరింటెండెంట్లు, మల్లికార్జున్, యజ్దానీ, హనుమా, రమాదేవి, సూపరింటెండెంట్లు, ఎస్టేట్‌ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్, అడ్మిన్ ఆర్ఐ రామారావు, వెల్ఫేర్ ఆర్ఐ నాగరాజుతో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మక్కా కాంప్లెక్స్‌లో దుకాణం తాళం పగలగొట్టి అక్రమ ప్రవేశం

- యాజమాన్య వివాదం నేపథ్యంలో ఐదుగురిపై కేసు నమోదు
- దుకాణం తన ఆధీనంలో ఉండగా ఇతరులు చొరబడ్డారని బాధితుడి ఫిర్యాదు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్): సిద్దిపేట పట్టణంలోని గాంధీ చౌక్ సమీపంలో ఉన్న మక్కా కాంప్లెక్స్‌లో దుకాణం యాజమాన్య వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. దుకాణం తాళం పగలగొట్టి లోపలికి అక్రమంగా ప్రవేశించారని వచ్చిన ఫిర్యాదు మేరకు ఐదుగురిపై సిద్దిపేట వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన ఆధీనంలో ఉన్న దుకాణంలోకి అనధికారికంగా ప్రవేశించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట పట్టణంలోని మంగమ్మతోటకు చెందిన మహమ్మద్ అబ్దుల్ రజాక్ (40) మక్కా కాంప్లెక్స్‌లోని 19వ నంబర్ దుకాణాన్ని 2019 నుంచి నిర్వహిస్తున్నాడు. గతంలో ఈ దుకాణం ఆయన చిన్నాన్న ఆధీనంలో ఉండేదని, అనారోగ్య కారణాలతో ఆయన దుకాణాన్ని అబ్దుల్ రజాక్‌కు అప్పగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అప్పటి నుంచి తంజీమ్‌కు ముందస్తు అద్దె చెల్లించడంతో పాటు ప్రతి నెలా క్రమం తప్పకుండా అద్దె చెల్లిస్తూ వ్యాపారం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అయితే గత రెండు నెలలుగా మహమ్మద్ ఉబైదుర్ రహమాన్, మహమ్మద్ గౌస్, అసద్ తదితరులు సదరు దుకాణం తమదంటూ తన వ్యాపారానికి ఆటంకం కలిగిస్తున్నారని బాధితుడు ఆరోపించాడు. ఈ క్రమంలో అక్టోబర్ 25వ తేదీ రాత్రి సుమారు 8 గంటల సమయంలో వారు దుకాణం తాళం పగలగొట్టి వివాదానికి దిగినట్లు ఫిర్యాదులో వివరించాడు. అనంతరం తాను తిరిగి దుకాణానికి తాళం వేసినట్లు పేర్కొన్నాడు. అక్టోబర్ 26వ తేదీ సాయంత్రం హైదరాబాద్‌లో ఉన్న సమయంలో తన స్నేహితుడు శ్రీకాంత్ ఫోన్ చేసి దుకాణం షట్టర్ తెరిచి ఉందని సమాచారం ఇచ్చాడని బాధితుడు తెలిపాడు. మరుసటి రోజు దుకాణం వద్దకు వెళ్లి పరిశీలించగా షట్టర్ తెరిచి ఉండటంతో పాటు లోపల ఇతరులకు సంబంధించిన వస్తువులు కనిపించాయని పేర్కొన్నాడు. తనకు తెలియకుండా దుకాణం తాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదును స్వీకరించిన సిద్దిపేట వన్‌టౌన్ పోలీసులు కేసు నంబర్ 488/2026గా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని 329(4), 324(3), 3(5) సెక్షన్ల కింద ఐదుగురిపై కేసు నమోదు చేశారు. ఎస్ఐ ఓ. దామోదర్ ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారు. దుకాణంపై నెలకొన్న యాజమాన్య వివాదానికి చట్టపరమైన పరిష్కారం చూపించి, తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నాడు.

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

ఇందిరాగాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళులు

నంగునూరు, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్): భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ 42వ వర్ధంతిని పురస్కరించుకుని నంగునూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారు. దేశానికి, ప్రజలకు ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఎన్నో సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని, కీలక నిర్ణయాలు తీసుకున్న నాయకురాలిగా ఆమె ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం, దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం ఆమె చేపట్టిన కార్యక్రమాలు నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశం కోసం ఆమె చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ చూపిన ధైర్యం, పట్టుదల, దృఢ సంకల్పం, నాయకత్వ లక్షణాలు నేటి తరానికి, ముఖ్యంగా యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఆమె ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జీవన్ నాయక్, పిడిచెట్టు ప్రభాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ కరెడ్ల వెంకట్ రెడ్డి, గడ్డం కరుణాకర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, లింగంపల్లి అజయ్, భాను, బోజు, బాబు, శంకరయ్యతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు సమష్టిగా కృషి చేయాలి

- పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- గీసుగొండలో పట్టభద్రుల ఓటరు నమోదుపై సమీక్ష

గీసుగొండ, అక్టోబర్ 31
నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం గీసుగొండ మండలంలోని ఎస్ఎస్ గార్డెన్స్‌లో నిర్వహించిన పట్టభద్రుల ఓటరు నమోదు సమీక్షా సమావేశానికి ఇన్‌చార్జి సాంబారి సమ్మారావుతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు, మేధావులను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభ్యర్థి విజయానికి పనిచేయాలని సూచించారు. అర్హులైన పట్టభద్రుల ఓటరు నమోదుపై నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ వ్యవహారాలపై ఉన్న శ్రద్ధ ప్రజల అవసరాలు, రాష్ట్ర అభివృద్ధిపై లేదని ఆరోపించారు. ఎల్‌నినో ప్రభావంపై నిపుణులు, శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం తగిన ముందస్తు చర్యలు చేపట్టలేదని విమర్శించారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటుతో సమాధానం చెప్పాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

మీ గళం.. మా కలం..!
నమస్తే హైదరాబాద్
NAMASTHE HYDERABAD తెలుగు దిన పత్రిక RNI No: APTEL/2012/45237
ఆదివారం 01-11-2026

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష కేంద్రాల వద్ద ఆంక్షలు

- పరీక్షా కేంద్రాల చుట్టూ 500 మీటర్ల పరిధిలో 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు
- నవంబర్ 1న ఉదయం 6 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆంక్షలు

జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని సీపీ ఆదేశం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్): సిద్దిపేట జిల్లాలో నవంబర్ 1న నిర్వహించనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్ష ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్)–2023లోని సెక్షన్ 163 ప్రకారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని పరీక్షా కేంద్రాలైన సిద్దిపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ న్యూ హైస్కూల్, జడ్పీహెచ్ఎస్ ఇంద్రనగర్ (ఏ, బీ కేంద్రాలు), గజ్వేల్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్ ముత్రాజ్‌పల్లి, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల సంగాపూర్ రోడ్డు, హుస్నాబాద్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్, జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల పరిసరాల్లో 500 మీటర్ల పరిధి వరకు ఆంక్షలు అమలులో ఉంటాయి.

ఉదయం 6 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆంక్షలు

నవంబర్ 1వ తేదీ ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్షా కేంద్రాల సమీపంలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటాన్ని నిషేధించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో కర్రలు, రాళ్లు, ఆయుధాలు, ఇతర ప్రమాదకర వస్తువులు కలిగి ఉండటానికి అనుమతి లేదు. పరీక్షలకు సంబంధించిన నిషేధిత కాగితాలు, ఇతర సామగ్రిని తీసుకెళ్లడం కూడా నిషేధమని స్పష్టం చేశారు. పరీక్షలు జరిగే సమయంలో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశించారు. అయితే విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సైనిక సిబ్బంది, విద్యాశాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు, అంత్యక్రియల ఊరేగింపులకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఇచ్చారు.

విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా బందోబస్తు

విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద తగిన పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు ఆటంకం కలిగించే చర్యలకు పాల్పడినా, జారీ చేసిన ఉత్తర్వులను ఉల్లంఘించినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ సాధన రష్మీ పెరుమాళ్ హెచ్చరించారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చలో ఢిల్లీకి కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ రఫీక్

--- ఓటు హక్కు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణే లక్ష్యం

రామంతాపూర్, అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్): ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, రాజ్యాంగం కల్పించిన హక్కుల సంరక్షణ, ఓటు హక్కు ప్రాధాన్యతను చాటిచెప్పే లక్ష్యంతో నిర్వహిస్తున్న చలో ఢిల్లీ నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రామంతాపూర్ డివిజన్‌కు చెందిన మహమ్మద్ రఫీక్ ఢిల్లీకి పయనమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడి ఓటు హక్కును, రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల గొంతుకను దేశ రాజధానిలో వినిపించడంతో పాటు, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడం, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటం ఈ నిరసన కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ప్రజల హక్కుల పరిరక్షణ కోసం జరిగే ఉద్యమాల్లో భాగస్వామ్యం కావడం తన బాధ్యతగా భావిస్తున్నానని మహమ్మద్ రఫీక్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించి రాజ్యాంగ విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

- జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్): భారతదేశ ఉక్కు మనిషి, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) వేడుకలను శనివారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని పటేల్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. దేశ సమగ్రత, ఐక్యత, సార్వభౌమత్వాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించడమే కాకుండా, స్వాతంత్ర్యానంతరం దేశంలోని వివిధ సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేసి దేశ సమగ్రతకు బలమైన పునాది వేశారని కొనియాడారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశాన్ని ఐక్యంగా నిలబెట్టేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన సేవలను స్మరించుకుంటూ జాతీయ ఐక్యత దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. దేశ ఐక్యతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యతగా గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కుశాల్కర్, అదనపు డీసీపీ (ఏఆర్) సుభాష్ చంద్రబోస్‌తో పాటు సీపీ కార్యాలయ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం : చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్

చిలుకా నగర్ అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్): దేశ ఐక్యత, అభివృద్ధిలో ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయమని చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ అన్నారు. డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీ బొమ్మ వద్ద డివిజన్ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రధానిగా ఎన్నో కీలక నిర్ణయాలతో దేశ అభివృద్ధిలో కీలకంగా మారిన గొప్ప నాయకురాలు ఇందిరాగాంధీ అని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్, మరియు ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి ,బిసి సెల్ అధ్యక్షుడు దుండగల శంకర్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంచర్ల బలరాం, పల్నాటి డేవిడ్ ,బి ఎం కిరణ్ ,కూరెల్లి యాదగిరి, కొంద్ర రాములు, జోగు సుదర్శన్, నరేష్ మహిళా నాయకురాలు శోభ, సుమలత, రంగమ్మ, సమత కార్యకర్తలు, పాల్గొన్నారు.

పదవీ విరమణ చేసిన పోలీసు అధికారులకు ఘనంగా వీడ్కోలు

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో సన్మాన కార్యక్రమం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్): సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులకు శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పదవీ విరమణ పొందిన వారిలో రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ నీరడి వినయ్ కుమార్, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ వెల్దండ కుమారస్వామి ఉన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ ఇద్దరు అధికారులను అభినందించి, శాలువాలతో సన్మానించారు. సన్మాన పత్రాలు, జ్ఞాపికలను అందజేసి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం పాటు అంకితభావంతో విధులు నిర్వహించి, సహచర అధికారులు, సిబ్బంది మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేస్తూ శాఖకు సేవలందించిన వారి కృషి మరువలేనిదని పేర్కొన్నారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి మాత్రమే ముగింపు అని, పోలీస్ కుటుంబంతో వారి అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా పోలీస్ కుటుంబంలో ఏవైనా సమస్యలు ఎదురైతే తనను నేరుగా సంప్రదించ వచ్చని భరోసా ఇచ్చారు. ఇద్దరు అధికారులు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కుశాల్కర్, అదనపు డీసీపీ (ఏఆర్) సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

తారు,సీసీ రోడ్ల పనులను పునః ప్రారంభించిన సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్.

జనగామ జిల్లా దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలకేంద్రమైన దేవరుప్పుల గ్రామ అభివృద్ధిలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో. మండలకేంద్రంలోని కొత్తవాడ నుండి గుడి చెరువు వరకు తారు రోడ్డు,అక్కడి బోడబండ తండా వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులను దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ పునః ప్రారంభించారు.లి గత ప్రభుత్వంలో నిలిచిపోయిన ఈ రోడ్డు పనులకు ఆయన కొబ్బరికాయ కొట్టి,పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను మొదలుపెట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంతర్గత రోడ్ల నిర్మాణంతో అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నాణ్యతతో కూడిన రోడ్డును త్వరితగతిన పూర్తి చేయడమే తమ లక్ష్యమని,వర్షాకాలంలో ప్రజలకు బురద రోడ్ల నుండి విముక్తి కల్పించేందుకు ఈ పనులు ఎంతగానో దోహదపడతాయని,రోడ్డు నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా,నిబంధనల ప్రకారం నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు అధికారులకు సూచించారు.గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిలుకూరి నర్సయ్య,గోడిశాల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు,గ్రామస్తులు,తండా వాసులు పాల్గొన్నారు.

వరంగల్‌ను అత్యంత కరువు జిల్లాగా ప్రకటించాలి

వరంగల్, అక్టోబర్ 31 కరువు తీవ్రతను ప్రభుత్వం శాస్త్రీయంగా అంచనా వేయకుండా మండలాలను ప్రకటించి జిల్లా ప్రజలకు అన్యాయం చేసిందని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ విమర్శించారు. వరంగల్ జిల్లాను అత్యంత కరువు ప్రాంతంగా ప్రకటించి, తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. శనివారం వరంగల్ అండర్‌బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్‌లో పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో 365 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన ప్రభుత్వం, వాటిలో 111 మండలాలను మాత్రమే అత్యంత కరువు మండలాలుగా గుర్తించిందని రమేష్ పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలోని 13 మండలాల్లో కరువు తీవ్రత పెరుగుతున్నట్లు అధికారుల గణాం కాలే చెబుతున్నప్పటికీ, కేవలం ఎనిమిదింటిని మాత్రమే స్వల్ప తీవ్రత కరువు మండలాలుగా ప్రకటించడం సమంజసం కాదన్నారు.జిల్లాలో సుమారు మూడు లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేసిన రైతులు.. పంటలు ఎండిపోవడం, దిగుబడి తగ్గడంతో పెట్టుబడి కూడా తిరిగి రాని పరిస్థితిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. వ్యవసాయ కూలీలు, కార్మికులు పనులు లేక ఇబ్బందులు పడుతుండగా, నిత్యావస రాల ధరల పెరుగుదల మరింత భారంగా మారిం దన్నారు.రైతులు, కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేకం గా నిధులు కేటాయించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకు నవంబర్ 4న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. సమావేశంలో గోనె కుమారస్వామి, కన్నం వెంకన్న, మాలోతు సాగర్, నర్ర ప్రతాప్, కుసుంబా బాబురావు, భాషపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మా గళం.. మా కలం..!
నమస్తే హైదరాబాద్
NAMASTHE HYDERABAD తెలుగు దిన పత్రిక RNI No: APTEL/2012/45237
ఆదివారం 01-11-2026

నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలి

అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు

అదనపు కలెక్టర్ (సివిల్ సప్లయస్) డి.విజయంధర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా (నమస్తే హైదరాబాద్): తెలంగాణ రాష్ట్రంలో వివిధ రకాల బియ్యం విక్రయ ధరలపై కమిషనర్ గారితో జిల్లా మరియు రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

నిర్ణయించిన గరిష్ట విక్రయ ధరలు:
- తెలంగాణ బిపిటి బియ్యం: కిలో రూ. 66
- తెలంగాణ సోనా బియ్యం: కిలో రూ. 74
- తెలంగాణ శ్రీరామగోల్డ్ బియ్యం: కిలో రూ. 79

రైస్ మిల్లర్లు, రైస్ ట్రేడర్లు, హోల్‌సేల్ డిపో నిర్వాహకులు, రిటైలర్లు నిర్ణయించిన గరిష్ట ధరలకు మించకుండా బియ్యం విక్రయించాలని సూచించారు. వినియోగదారుల నుంచి నిర్ణయించిన ధరల కంటే అధిక మొత్తాన్ని వసూలు చేయరాదని కలెక్టర్ (పౌర సరఫరాల శాఖ) స్పష్టం చేశారు. నిర్ణయించిన ధరలకు విరుద్ధంగా అధిక ధరలకు బియ్యం విక్రయించినట్లు గుర్తించిన పక్షంలో, సంబంధిత వ్యాపారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలకు న్యాయమైన ధరలకు బియ్యం అందేలా సంబంధిత వ్యాపారులు నిర్ణయాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. అదే విధంగా ప్రతి రిటైల్ మరియు హోల్ సేల్ వ్యాపారి వారి షాప్ ముందు ఈ క్రింది విధంగా బ్యానర్ డిస్ప్లే చేయాలి.

కస్తూర్బా పాఠశాలలపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలి

- **కేజీబీవీల పనితీరును ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలి**
- **ఎంఈఓలకు జిల్లా కలెక్టర్, డీఈఓ సందీప్ కుమార్ ఝా కీలక ఆదేశాలు**

జనగాం జిల్లా నమస్తే హైదరాబాద్) కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ) నిర్వహణ, విద్యార్థినులకు అందుతున్న విద్య, భోజనం, ఆరోగ్యం, పరిశుభ్రత, వసతి సౌకర్యాలు, భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు జిల్లా విద్యా శాఖ ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు చేపట్టింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి సందీప్ కుమార్ ఝాజిల్లాలోని సంబంధిత మండల విద్యాధికారులకు (ఎంఈఓలకు) శుక్రవారం ప్రత్యేక ఆదేశాల ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి మండలంలో ఉన్న కేజీబీవీని సంబంధిత ఎంఈఓ ప్రతిరోజూ ప్రత్యక్షంగా సందర్శించి, పాఠశాల పనితీరును సమగ్రంగా తనిఖీ చేయాలని ఆదేశించారు.

విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి

విద్యార్థినుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం అందించిన ఫాస్ట్ మ్యాథ్స్, గెట్ ఇట్ రైట్ పుస్తకాల బోధన, ఆంగ్ల భాషా బోధన, అధ్యాయాల వారీగా సిలబస్ పూర్తి, విద్యార్థుల అభ్యసన ఫలితాలను ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు. అలాగే అన్ అకాడమీ, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి డిజిటల్ విద్యా వేదికల వినియోగం, డిజిటల్ లెర్నింగ్ సౌకర్యాలు, పాఠశాల గ్రంథాలయాల నిర్వహణను

పర్యవేక్షించాలని తెలిపారు.

భోజనం, ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత

విద్యార్థినులకు నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన అల్పాహారం, భోజనం, సాయంత్రం అల్పాహారం, రాత్రి భోజనం అందుతున్నాయా? లేదా? పరిశీలించాలని ఆదేశించారు. కూరగాయలు, నిత్యావసర సరుకుల నిల్వలు, ఆహార నాణ్యత, పరిమాణం, వంటగది పరిశుభ్రతను తనిఖీ చేయాలన్నారు. విద్యార్థినులకు నిర్వహించే ఆరోగ్య పరీక్షలు, ఏఎన్ఎం సందర్శనలు, రక్తహీనత నివారణ చర్యలు, వ్యక్తిగత పరిశుభ్రత, శానిటరీ న్యాప్‌కిన్ల లభ్యత, మరుగుదొడ్లు, స్నానపు గదులు, తాగునీటి సౌకర్యం, వసతి గదుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

వివిధ సమయాల్లో తనిఖీలు నిర్వహించాలి

కేజీబీవీలలో ఉదయం విద్యార్థుల హాజరు, అల్పాహారం, తరగతి గది బోధన, మధ్యాహ్న భోజనం, డిజిటల్ లెర్నింగ్, సాయంత్రం అధ్యయనం, రాత్రి వసతి ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించేలా ఎంఈఓలు తమ సందర్శన సమయాల్లో మార్పులు చేసుకోవాలని ఆదేశించారు. ప్రతిరోజూ ఒకే సమయంలో కాకుండా వివిధ సమయాల్లో పాఠశాలలను సందర్శించి, తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.

రోజువారీ తనిఖీ నివేదిక తప్పనిసరి

ప్రతి ఎంఈఓ రోజువారీ తనిఖీల వివరాలను ప్రత్యేక కేజీబీవీ పర్యవేక్షణ రిజిస్టర్‌లో నమోదు చేసి, జిల్లా విద్యాశాఖాధికారికి ప్రతిరోజూ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. తనిఖీల్లో గుర్తించిన లోపాలు, వాటి పరిష్కారానికి జారీ చేసిన సూచనలు, బాధ్యత వహించే వ్యక్తులు, సమస్యల పరిష్కారానికి నిర్దేశించిన గడువును నివేదికలో స్పష్టంగా పొందుపరచాలని తెలిపారు. విద్యార్థినుల భద్రతకు సంబంధించిన సమస్యలు, ఆహార కొరత, ఆరోగ్య సమస్యలు, పారిశుద్ధ్య లోపాలు వంటి తీవ్రమైన అంశాలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, తప్పుడు నివేదికలు సమర్పించినా సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన వసతి కల్పించడమే ఈ ప్రత్యేక పర్యవేక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వెల్లడించారు.

బీజేపీ లేబర్ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఏవీఎస్ఎస్ శాస్త్రి

జిల్లా కో-కన్వీనర్‌గా బొంత శ్రీకాంత్ నియామకం

సూర్యాపేట (నమస్తే హైదరాబాద్): బీజేపీ కార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్ అందె శ్రీనివాస్ ఆధ్వర్యంలో, సీనియర్ నాయకుల సూచనల మేరకు బొంత శ్రీకాంత్‌ను స్కిల్ డెవలప్‌మెంట్ కార్మిక విభాగం జిల్లా కో-కన్వీనర్‌గా నియమించారు. అలాగే ఏవీఎస్ఎస్ శాస్త్రిని లేబర్ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించినట్లు అందె శ్రీనివాస్ వెల్లడించారు. పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తూ అందించిన సేవలను గుర్తించి ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. నూతనంగా నియమితులైన నాయకులు కార్మికుల సంక్షేమానికి, పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కార్మిక సెల్ ఇన్‌చార్జి పాలకుర్తి శేషగిరిరావు పాల్గొన్నారు.

సిద్దిపేటలో జువెనైల్ జస్టిస్ బోర్డు ప్రారంభోత్సవం

- **హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శరత్ హాజరు**
- **న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసిన జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్): సిద్దిపేట జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జువెనైల్ జస్టిస్ బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె శరత్ జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి హరిత మినర్వా హోటల్‌లో న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కట్టా హైమావతి న్యాయమూర్తి జస్టిస్ కె శరత్‌కు పుష్పగుచ్ఛానికి

బదులుగా మొక్కను అందజేసి స్వాగతం పలికారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మొక్కను అందజేయ డం ద్వారా పచ్చదనం, ప్రకృతి సంర క్షణపై సందేశాన్ని చాటారు. జువెనైల్ జస్టిస్ బోర్డు ప్రారంభోత్సవం సందర్భం గా జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తిని జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుదర్శన్, ఆర్డీవో సదానందం, తహసీల్దార్ మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి నవంబర్ 30 తుది గడువు

- **పన్నుల వసూళ్లలో సిద్దిపేట మున్సిపాలిటీ ముందుండాలి**
- **విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వార్డు ఆఫీసర్లపై చర్యలు తప్పవు**
- **మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్): పట్టణంలో పెండింగ్‌లో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కారాన్ని నవంబర్ 30వ తేదీలోగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ అధికారులను ఆదేశించారు. పన్నుల వసూళ్లలో సిద్దిపేట మున్సిపాలిటీ ముందంజలో ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, సమయపాలన లోపిస్తే సంబంధిత వార్డు ఆఫీసర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం సిద్దిపేట పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా

పట్టణంలో పన్నుల వసూళ్లు, ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణతో పాటు పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో పెండింగ్‌లో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు వార్డు ఆఫీసర్లు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. భువన్‌లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మున్సిపాలిటీ ఆదాయ వనరుల్లో కీలకమైన పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. సంబంధిత రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, వార్డు ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పన్నుల వసూళ్ల లక్ష్యాలను సాధించాలని సూచించారు. సిద్దిపేట మున్సిపాలిటీ పన్నుల వసూళ్లలో ఎప్పుడూ ముందుండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని స్పష్టం చేశారు. అలాగే మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా, సమయపాలన పాటించకపోయినా సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని, ఉన్నతాధికారులు సూచించిన పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో మేనే జర్ శ్రీనివాస్, ఆర్ఓ బాలకృష్ణ, టీపీఓ ప్రవీణ్, ఆర్ఐలు భరద్వా జ్, ఎల్లారెడ్డి, టీపీబీవో భరద్వాజ్, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఢిల్లీ ధర్నా కార్యక్రమానికి మేడ్చల్ కాంగ్రెస్ నేతల పయనం

డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

మేడ్చల్ జిల్లా, మేడిపల్లి(నమస్తే హైదరాబాద్): దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి హాజరయ్యేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఢిల్లీకి బయలుదేరారు. ఇందులో భాగంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఢిల్లీకి పయనమయ్యారు. పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు నిర్వహించనున్న ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు నియోజకవర్గంలోని వివిధ డివిజన్లు, మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా తరలివెళ్లారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ శ్రేణులు భాగస్వామ్యం కానున్నాయి.

హెచ్‌ఎంటి నగర్‌లో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రత్యేక క్యాంపు

--- అర్హులైన పట్టభద్రులందరూ గడువులోగా నమోదు చేసుకోవాలి: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్

నాచారం, అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్): హెచ్‌ఎంటి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపును నిర్వహించారు. కాంక్రీట్ ప్లాజా అపార్ట్‌మెంట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ క్యాంపులో పలువురు పట్టభద్రులు తమ ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ, పట్టభద్రుల ఓటరు నమోదు చేసుకోవడానికి నవంబర్ 6 చివరి తేదీ కావడంతో అర్హత కలిగిన పట్టభద్రులందరూ గడువులోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు ఓటరుగా నమోదు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, ప్రతి పట్టభద్రుడు ఓటరు జాబితాలో తన పేరును నమోదు చేసుకుని ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని

పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి రీసర్వే

- రైతులు, భూ యజమానులు అధికారులకు సహకరించాలి
- కలెక్టర్ కట్టా హైమావతి

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్): భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూముల హద్దులు, విస్తీర్ణం, సర్వే నంబర్లకు సంబంధించి ఎలాంటి గందరగోళం లేకుండా పారదర్శకమైన భూ రికార్డులను రూపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి పథకంలో భాగంగా రీసర్వే ప్రక్రియ కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి తెలిపారు. చిన్నకోడూరు మండలం రామునిపట్ల గ్రామంలో శనివారం నిర్వహిస్తున్న భూ భారతి రీసర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే నిర్వహణ తీరును, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూముల కొలతలు చేపడుతున్న విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామునిపట్ల గ్రామం మొత్తం 1,120 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, గ్రామ పంచాయతీ అధికారి (జీపీఓ), సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో ఆధునిక రోవర్ యంత్రం సహాయంతో రోజుకు 35 నుంచి 40 ఎకరాల వరకు సర్వే నిర్వహిస్తున్నారని వివరించారు. సుమారు వందేళ్ల క్రితం భూముల సర్వే జరిగిందని, ఇన్నేళ్ల తర్వాత భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ రీ సర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టిందని పేర్కొన్నారు. రీసర్వేలో భాగంగా ముందుగా ప్రభుత్వ భూములు, నక్షా బాటలు, చెరువులు, కుంటలు తదితర ప్రభుత్వ ఆస్తులను పూర్తిస్థాయిలో కొలతలు వేసిన అనంతరం పట్టా భూముల సర్వే చేపడతామని తెలిపారు. పట్టా భూముల కొలతలు నిర్వహించే తేదీని సంబంధిత రైతులు, భూ యజమానులకు రెండు రోజుల ముందుగానే తెలియజేయాలని అధికారులకు సూచించారు. భూముల సర్వే జరిగే సమయంలో యజమానులు తప్పనిసరిగా అక్కడే ఉండి కొలతలను పరిశీలించాలని, ఏవైనా సందేహాలు లేదా అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైతే మరోసారి సర్వే చేయించు కోవచ్చని, అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకుంటే స్థానిక తహసీల్దార్‌కు అర్జీ సమర్పించాలని తెలిపారు. అలా వచ్చిన దరఖాస్తులను 60 రోజుల్లోపు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. రైతులు, భూ యజమానులు తమ వ్యక్తిగత పనులను పక్కనపెట్టి సర్వే జరిగే సమయంలో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేశారు. భూముల హద్దుల సమస్యలు, సర్వే నంబర్లలో గందరగోళం వంటి సమస్యలు ఎదురైనప్పుడు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయకుండా, సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు. సమగ్రంగా భూముల కొలతలు నిర్వహించుకోవడం ద్వారా భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా చేసుకోవచ్చని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో 73 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేశామని, రెండో విడతలో ఇప్పటివరకు మరో 30 గ్రామాల్లో సర్వే నిర్వహించినట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో దశలవారీగా రీసర్వే పూర్తి చేస్తామని, ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి రైతులు, భూ యజమానులు, గ్రామ ప్రజాప్రతినిధులు సహక రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సలీం, గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ బైటి శంకర్, సర్వే అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పట్టుభద్రుల ఓటు నమోదు చేసుకోవాలి

జిల్లా సీనియర్ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి

జనగాం జిల్లా దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) వరంగల్. నల్లగొండ. ఖమ్మం. పట్టుభద్రుల ఎమ్మెల్సీకి జరగనున్న ఎన్నికల కోసం అర్హులైన పట్టుభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా సీనియర్ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు. ఎమ్మెల్సీ ఓటు నమోదును బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో. ఆన్లైన్లో ఉచితంగా చేపడుతున్నట్లు అన్నారు. ప్రజాస్వా మ్యంలో ఓటు హక్కు కీలకమని . అర్హత కలిగిన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 2023 నాటికి డిగ్రీ లేదా దానికి సమానమైనా అర్హత కలిగిన డిప్లమా పూర్తి చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకోసం ఫారం 18 దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ ఓటర్ నమోదు ప్రక్రియకు నవంబర్ 6 వరకు చివరి తేదీ అని అర్హులైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు దారులు ఓటర్ గుర్తింపు కార్డు (ఏపిక్) ఆధార్ కార్డు డిగ్రీ లేదా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ పాస్ ఫోటో. ఫోన్ నెంబర్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అర్హులైన పట్టభద్రులు సమయాన్ని కేటాయించి ఓటరు నమోదు చేసుకుని. ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా సీనియర్ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి విజ్ఞప్తి చేశారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి మరువలేనిది

- రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా ప్రతిజ్ఞ చేసిన కలెక్టరేట్ అధికారులు
- జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నమస్తే హైదరాబాద్): సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని రాష్ట్రీయ ఏక్తా దివస్ గా జరుపు కుంటున్నామని దేశ ఐకమత్యం, సమగ్రతకు ఆయన చేసిన కృషి మరువలేనిది అని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లారెవెన్యూ అధికారి మాలతితో కలిసి, రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా కలెక్టరేట్ అధికారులు, సిబ్బందితో ఈ మేరకు ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడడానికి అంకితభావంతో కృషి చేస్తామని, తోటి వారందరికిఈ భావనను పెంపొందించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తానని, సర్దార్ వల్లభాయ్ పటేల్ దార్శనికతతో దేశానికి సమకూరిన అంతర్గత భద్రతను పటిష్టపరిచేందుకు తోడ్పాటును అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ సీతారాం, ఆయా శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టుభద్రుల ఓటరు నమోదును వేగవంతం చేయాలి

ఎమ్మెల్సీ ఎన్నికలపై బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

జనగాం జిల్లా దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ. వరంగల్. ఖమ్మం.నల్లగొండ. పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టుభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఎమ్మెల్సీ ఎన్నికల దృష్టిలో ఉంచుకొని బూత్ స్థాయి కార్యకర్తలు ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టత్మకంగా తీసుకోవాలని సూచించారు. అర్హులైన పట్టుభద్రులను గుర్తించి. ఆన్ లైన్ నమోదు ప్రక్రియ పై అవగాహన కల్పిస్తూ నమోదు పూర్తయ్యేలా కృషి చేయాలని కోరారు. పార్టీ నాయకులు. కార్యకర్తలు. సమన్వయంతో పనిచేసి ఓటర్ నమోదు లక్ష్యాన్ని సాధించాలని దిశా నిర్దేశం చేశారు.ం

కూకట్‌పల్లిలో భారీగా ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమం.

నమస్తే హైదరాబాద్, అక్టోబర్ 31(కూకట్ పల్లి): శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీ రమ్యా గ్రౌండ్స్‌లో ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి విజయాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో భారీ ఎత్తున గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గ్రాడ్యుయేట్లు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లలో కనిపించిన ఉత్సాహం, విశేష స్పందన కాంగ్రెస్ పార్టీ పట్ల వారికున్న విశ్వాసాన్ని ప్రతి బింబించింది. కాంగ్రెస్ నాయకులు రంగమోహన్, నలినీకాంత్, రవి, కళ్యాణ్, రమణల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఓటర్లతో సమన్వయం చేసుకుంటూ ఓటరు నమోదు ప్రక్రియ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, గ్రాడ్యుయేట్ల భాగస్వామ్యం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరో ముందడుగు అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు ప్రజల అభివృద్ధి, సంక్షేమం, అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి రాఘవేందర్, ప్రకాష్ ముదిరాజ్, సుధాకర్ రెడ్డి, తూము మనోజ్ కుమార్, ఇజాజ్, రమణ, అస్లాం, ఫణిందర్ నవాజ్, సల్మాన్ పాషా, లక్ష్మణ్, ముస్తఫా పాల్గొన్నారు.

దేవరుప్పుల మండలం నూతన ఏపీఎంకు ఘనస్వాగతం

జనగాం జిల్లా దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)
దేవరుప్పుల మండలం నూతన ఏపిఎంగా జ్యోతిబాస్ బాధ్యతలు స్వీకరించిన అధికారి ని మండలంలోని మండల సమైక్య అధ్యక్షులు పి.మమత,కె.సంధ్య,సైలజమరియ వివోఏలు శాలువాకప్పి పుష్పగుచ్చం అందించి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నూతన ఏపీఎం నాయకత్వంలో మండలంలోని స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి మహిళల ఆర్థిక స్వావలంబనకు మరింత కృషి చేయాలని, ఆకాంక్షించారు. మహిళా సంఘాల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి చేరేలా సమన్వయంతో పని చేస్తామని తెలిపారు. నూతన ఏపీఎంకు శుభాకాంక్షలు తెలిపారు.

జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు.

నమస్తే హైదరాబాద్, అక్టోబర్ 31(కూకట్ పల్లి): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని సర్దార్ పటేల్ నగర్‌లో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వచ్ఛ భారత్ చైర్మన్, నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుని, ఎంపీ ఈటల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి జాతీయ ఐక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, భారతదేశ తొలి ఉప ప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జరుపుకునే జాతీయ ఐక్యత దినోత్సవం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదా యకమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం అనేక సంస్థా నాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి అఖండ భారతదేశ నిర్మాణం లో సర్దార్ పటేల్ పోషించిన పాత్ర చిరస్మరణీయమని అన్నారు. దేశ సమగ్రత, సమైక్యత, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, యువభారత్ ప్రతినిధులు, కార్యకర్తలు పలు కాలేజీల విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

రూ. 26 కోట్ల సైబర్ ఫ్రాడ్ కేసు.. హైదరాబాద్‌లో ఈడీ సోదాలు

హైదరాబాద్ : హైదరాబాద్‌లో మూడు ప్రాంతాల్లో ఈడీ సోదాలు అల్లంరాజు సత్యనారాయణమూర్తి ఆస్తులే లక్ష్యంగా దాడులు భారీగా నగదు, రూ. 5 కోట్ల విలువైన స్థిరాస్తులు గుర్తింపు అధిక లాభాల ఆశ చూపి వెబ్‌సైట్ ద్వారా మోసం చేసినట్లు ఆరోపణలుసైబర్ మోసానికి సంబంధించిన భారీ మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైదరాబాద్‌లో సోదాలు నిర్వహించింది. అల్లంరాజు సత్యనారాయణమూర్తికి చెందిన మూడు ప్రాంగణాల్లో ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. కేరళలోని ఎర్నాకుళం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్.ఐ.ఆర్ ఆధారంగా ఈడీ ఈ చర్యలు చేపట్టింది.కేసు వివరాల ప్రకారం.. నిమేష్ అనే వ్యక్తిని ఫోన్ కాల్స్, టెలిగ్రామ్ సందేశాల ద్వారా కొందరు గుర్తుతెలియని వ్యక్తులు సంప్రదించి, అధిక లాభాల పేరుతో ప్రలోభపెట్టారు. ఝుజూఘుశ్రీఅఞ.ఎశీఎ అనే వెబ్‌సైట్‌లో పెట్టుబడులు పెడితే భారీ రాబడి లభిస్తుందని నమ్మించారు. వారి మాటలను విశ్వసించిన బాధితుడు, 2023 మే నుండి 2024 మే మధ్య కాలంలో సుమారు రూ. 26.02 కోట్లను నిందితులు సూచించిన వివిధ బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశాడు. అయితే, పెట్టిన పెట్టుబడి గానీ, లాభాలు గానీ తిరిగి రాకపోవడంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.ఈ కేసును మనీలాండరింగ్ కోణంలో విచారించిన ఈడీ, బాధితుల నుండి అక్రమంగా సేకరించిన నిధులను నిందితులు బినామీ ఖాతాలు, వివిధ కంపెనీలకు మళ్లించినట్లు గుర్తించింది. బీటీఆర్ ఇండస్ట్రీస్, వెలుగు ట్రేడింగ్ కంపెనీ, ఆశ్రిత మెగా సొల్యూషన్స్, ఆశ్రిత ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ వంటి సంస్థల పేర్లతో లావాదేవీలు నిర్వహించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ అక్రమ నిధులతో హైదరాబాద్‌లో ఒక విల్లా ప్రాజెక్ట్‌ను కూడా ప్రారంభించినట్లు ఈడీ విచారణలో వెల్లడైంది.తాజాగా నిర్వహించిన సోదాల్లో అధికారులు కీలక పత్రాలను, డిజిటల్ ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును మనీలాండరింగ్ కోణంలో విచారించిన ఈడీ, బాధితుల నుండి అక్రమంగా సేకరించిన నిధులను నిందితులు బినామీ ఖాతాలు, వివిధ కంపెనీలకు మళ్లించినట్లు గుర్తించింది. బీటీఆర్ ఇండస్ట్రీస్, వెలుగు ట్రేడింగ్ కంపెనీ, ఆశ్రిత మెగా సొల్యూషన్స్, ఆశ్రిత ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ వంటి సంస్థల పేర్లతో లావాదేవీలు నిర్వహించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ అక్రమ నిధులతో హైదరాబాద్‌లో రూ. 6.40 లక్షల నగదును సీజ్ చేయడంతో పాటు, 11 బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ. 14 లక్షల నగదును స్తంభింపజేశారు. వీటితో పాటు దాదాపు రూ. 5 కోట్ల విలువైన ప్లాట్లు, విల్లా వంటి స్థిరాస్తులను గుర్తించినట్లు ఈడీ తన అధికారిక ప్రకటనలో పేర్కొంది.

జీఎస్ఎల్వీ-ఎఫ్18 ప్రయోగం విజయవంతం.. ఇస్రోకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

హైదరాబాద్, అక్టోబర్ 31: శుక్రవారం అర్ధరాత్రి 11.51 గంటలకు ఆంధ్రప్రదేశ్‌లోని షార్ (శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్) నుంచి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. దీని ద్వారా అత్యాధునిక నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్-03 ని నింగిలోకి పంపింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్రోను ప్రశంసిస్తూ.. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సాంకేతిక సిబ్బందికి అభినందనలు తెలిపారు.అత్యాధునిక నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్-03 ద్వారా భారత నావిగేషన్ సామర్థ్యాలకు మరింత బలం చేకూరుతుందని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు. రవాణా, విమానయానం, సముద్ర నావిగేషన్ రంగాలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు. పర్యవేక్షణ, అత్యవసర సేవల్లోనూ కీలకంగా మారనుందని తెలిపారు. ఇస్రో విజయం యావత్ దేశానికి గర్వకారణమన్న సీఎం.. భవిష్యత్తులో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

కండరాల క్షీణతతో బాధపడే చిన్నారులకు అండగా ఉంటాం

హైదరాబాద్, అక్టోబరు 31 : కండరాల క్షీణత, బలహీనత (మస్క్యులర్ డిస్ట్రోఫీ)తో బాధపడే చిన్నారులకు అండగా ఉంటామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ భరోసా కల్పించారు. మస్క్యులర్ డిస్ట్రోఫీని జెనెటిక్ టెస్టుల ద్వారానే అరికట్టగలమని వ్యాఖ్యానించారు. కండరాల క్షీణత వ్యాధిపైన దేశవ్యాప్తంగా విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. (శనివారం) హైదరాబాద్‌లో మీడియాతో సీపీ సజ్జనార్ మాట్లాడారు. చాలా ప్రాంతాల్లో కండరాల క్షీణతతో బాధపడుతున్న చిన్నారులను తాను చూశానని తెలిపారు. బాధిత పిల్లలకు భారత్ ఎండీ ఫౌండేషన్ అండగా నిలుస్తోందని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత్ ఎండీ ఫౌండేషన్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు.ప్రతి ఒక్కరికీ సామాజిక బాధ్యత ఉండాలి..మనలో ప్రతి ఒక్కరికీ సామాజిక బాధ్యత ఉండాలని సీపీ సజ్జనార్ సూచించారు. కండరాల క్షీణత అనేది చాలా తీవ్రమైన వ్యాధి అని చెప్పుకొచ్చారు. ఈ రోజుల్లో చాలామంది పిల్లలను కన్న తర్వాత చెత్తకుప్పల్లో పడేస్తున్నారని.. కానీ పిల్లలకు తీవ్రమైన వ్యాధి ఉన్నప్పటికీ, వాళ్లను అపురూపంగా చూసుకుంటున్నారని... అలాంటి తల్లిదండ్రులు చాలా గ్రేట్ అని అభినందించారు. ఈ వ్యాధి ఉన్న చిన్నారుల సింగిల్ పేరెంట్స్‌ను కూడా తాను చాలామందిని చూశానని అన్నారు. అలాంటి తల్లిదండ్రులకు తగిన గుర్తింపు ఇవ్వాలని సూచించారు.

జీహెచ్‌ఎంసీ తీరుపై హైకోర్టు ఆగ్రహం.. కూల్చివేతలపై ప్రశ్నల వర్షం

హైదరాబాద్: నిర్మాణాలపై జీహెచ్‌ఎంసీ వైఖరిపై హైకోర్టు ఆగ్రహం అనుమతులిచ్చి, క్రమబద్ధీకరించి మీరే కూల్చేస్తారా? అని ప్రశ్న మల్కాజ్‌గిరి డిఫెన్స్ హౌసింగ్ సొసైటీ కేసులో తీవ్ర వ్యాఖ్యలు కౌంటర్లు దాఖలు చేసేందుకు జీహెచ్‌ఎంసీ, హైడ్రాకు తుది గడువు 'నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం, అక్రమ నర్మాణాలను క్రమబద్ధీకరించడం మీరే చేసి, ఇప్పుడు మళ్లీ వాటిని కూల్చివేయమని అడగడమేంటి?' అంటూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ)పై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. భవన నిర్మాణ అనుమతులు, కూల్చివేతల విషయంలో జీహెచ్‌ఎంసీ వైరుధ్యపూరిత వైఖరిని కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది.మల్కాజిగిరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డిఫెన్స్ హౌసింగ్ కోఆపరేటివ్

సొసైటీకి సంబంధించిన వివాదంపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సొసైటీ పరిధిలోని ప్లాట్లలో హైడ్రా చేపట్టిన కూల్చివేతలను సవాల్ చేస్తూ నర్సింహారెడ్డి తదితరులు పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు, సొసైటీకి చెందిన 6,039 చదరపు గజాల స్థలంలో జీహెచ్‌ఎంసీ డంపింగ్ యార్డ్ నిర్మించి, వాహనాలు పార్క్ చేస్తోందని సొసైటీ మరో పిటిషన్ వేసింది.జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్ ఈ కేసును విచారించారు. తమ వద్ద అన్ని అనుమతులు ఉన్నాయని, లేఅవుట్ కూడా క్రమబద్ధీకరించారని పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి, లేఅవుట్లను క్రమబద్ధీకరించిన తర్వాత, అందులోని ప్రజా వినియోగ స్థలాలను కాపాడాలని రెవెన్యూ, హైడ్రా శాఖలకు జీహెచ్‌ఎంసీ లేఖలు రాయడమేమిటని ప్రశ్నించారు. తమ సొంత స్థలంలోని నిర్మాణాలను తొలగించుకోకుండా, రెవెన్యూ శాఖను ఆశ్రయించాల్సిన అవసరం ఏమొచ్చిందని జీహెచ్‌ఎంసీని నిలదీశారు.ఈ నేపథ్యంలో, కౌంటర్లు దాఖలు చేసేందుకు జీహెచ్‌ఎంసీ, హైడ్రాలకు చివరి అవకాశంగా మూడు వారాల గడువు ఇస్తూ, తదుపరి విచారణను వాయిదా వేసింది.

తెలంగాణ పబ్లిక్ స్కూళ్లుగా మోడల్ పాఠశాలలు - రూ.787 కోట్లతో విద్యాశాఖ ప్రణాళిక

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లను సమూలంగా మార్చేందుకు విద్యాశాఖ చర్యలు చేపడుతోంది. అన్ని మోడల్ స్కూళ్లను తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు (టీపీఎస్?) గా మార్చే లక్ష్యంతో విద్యాశాఖ రూ.787 కోట్ల వ్యయంతో ప్రణాళికను రూపొందించింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. దీనికి ఆమోదం లభిస్తే, వచ్చే విద్యా సంవత్సరం 2027-28 నుంచి ఈ మార్పులు అమల్లోకి వస్తాయి. ప్రస్తుతం ఈ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు తరగతులు ఉన్నాయి. కొత్త ప్రణాళిక ప్రకారం 1 నుంచి 5వ తరగతులను కూడా చేర్చనున్నారు.ప్రాథమిక తరగతుల కోసం రూ.582 కోట్లురాష్ట్రంలో 2012-13 విద్యా సంవత్సరంలో 194 మోడల్ స్కూళ్లను ఏర్పాటు చేశారు. ప్రాథమిక తరగతులను ప్రవేశపెట్టేందుకు ప్రతి పాఠశాలలో అదనంగా ప్రతి తరగతికి రెండు చొప్పున తరగతులు అవసరమవుతాయి. ఒక్కో పాఠశాలకు రూ.3 కోట్ల చొప్పున, మొత్తం రూ.582 కోట్లు ఖర్చవుతాయని విద్యాశాఖ అం చనా వేసింది. ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం 'ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్' (ఏఐబీబీ) నుంచి విద్యాశాఖ కోసం తీసుకోనున్న రుణంలో కొంత భాగాన్ని ఉపయోగించాలని ప్రతిపాదించారు.అసంపూర్తి పనుల కోసం రూ.205 కోట్లు105 మోడల్ స్కూళ్లలో భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయని లేదా ఇతర మరమ్మతులు అవసరమని విద్యాశాఖ గుర్తించింది. 38 చోట్ల నిర్మాణాలు పాక్షికంగా మాత్రమే పూర్తయ్యాయి. మరో 67 చోట్ల నిర్మాణాలు ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది. వీటితోపాటు కాంపౌండ్ వాల్‌ల నిర్మాణం, పాఠశాల ప్రాంగణాల అభివృద్ధి, క్రీడా మైదానాల ఏర్పాటు, బాస్కెట్‌బాల్ కోర్టుల నిర్మాణం వంటి వివిధ పనుల కోసం సుమారు రూ.205.54 కోట్లు అవసరమవుతాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ మొత్తం రూ.787.54 కోట్ల కోసం ప్రతిపాదనలను సమర్పించింది. ఇందులో ఏఐఐబీ రుణం నుంచి 70 శాతంకాగా, 30 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుంది.చేసింది.ప్రతి పాఠశాల వద్ద అదనంగా 300 సీట్లుప్రస్తుతం ఒక్కో పాఠశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 820 చొప్పున మొత్తం 1,59,000 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో సుమారు 1,10,000 సీట్లు భర్తీ అయ్యాయి. దీనివల్ల మొత్తం 194 పాఠశాలల్లో 58,200 సీట్లు అదనంగా అందుబాటులోకి వస్తాయి. మోడల్ స్కూల్స్‌లో ఉపాధ్యాయులు పూర్తిగా ఆంగ్ల మాధ్యమంలోనే బోధించడం ఒక ప్రత్యేకత. ఈ మార్పుల వల్ల ప్రాథమిక స్థాయి తరగతులకు మంచి స్పందన లభిస్తుందని అధికారులు ఆశిస్తున్నారు.

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు విరాళాలు.. డీజీపీకి చెక్కుల అందజేత

హైదరాబాద్, అక్టోబరు 31 : యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.42.5 లక్షల సీఎస్ఆర్ నిధులు జమ అయ్యాయి. ఈ స్కూల్‌కు మూడు కార్పొరేట్ సంస్థల నుంచి రూ.42.5 లక్షల విరాళం అందాయి. కోహినూర్ గ్రూప్‌నకు చెందిన రూ.25 లక్షలను విరాళంగా అందజేశారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌కు సంస్థ ప్రతినిధులు చెక్కును ఇచ్చారు.పుజోలానా మెషినరీ ఫ్యాబ్రికేషన్స్ ఎండీ ఆదిత్య పాయ్, ఆర్యన్ ప్రెసిషన్ సంస్థ తరఫున రూ.10 లక్షల విరాళం అందజేశారు. దివ్యశక్తి గ్రూప్ వ్యవస్థాపక డైరెక్టర్ రవీంద్ర కుమార్ అగర్వాల్ రూ.7.5 లక్షలు ఇచ్చారు. విద్యాభివృద్ధికి ముందుకొచ్చిన సంస్థల ప్రతినిధులను డీజీపీ ఆనంద్ అభినందించారు. పోలీసు సిబ్బంది పిల్లల విద్యాభివృద్ధికి ఈ నిధులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. సమాజానికి పోలీసు సిబ్బంది అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఆయా సంస్థలు సహకారం అందిస్తున్నాయని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు

ప్రైవేట్ ఆసుపత్రులకు లబ్ధి చేకూరుస్తున్న ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్, అక్టోబర్ 31: ఇప్పటికైనా జడ్చర్ల ప్రభుత్వాసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బందిని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సి. లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం జడ్చర్లలో అంబేద్కర్ కళా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసుపత్రి బాగా లేదంటూ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తద్వారా ప్రైవేట్ ఆస్పత్రులకు లబ్ధి చేకూరుస్తున్నారని ఎమ్మెల్యే వైఖరిని ఎండగట్టారు.వైద్యులు, సిబ్బంది ఉంటే ఆసుపత్రికి పేషంట్స్ వస్తారా? లేక పేషంట్స్ వస్తే వైద్యులు వస్తారా? అని ఎమ్మెల్యేను ఆయన ప్రశ్నించారు. జడ్చర్ల, మిడ్జిల్ మండలాల పరిధిలోని 50 గ్రామాల ప్రజలు ఈ ఆసుపత్రికి వస్తారని వివరించారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిది బాధ్యతారాహిత్యం అని విమర్శించారు.జడ్చర్ల నియోజకవర్గంలో సమస్యల పరిష్కారాన్ని వదిలేసి ఎటువంటి రాజకీయాలు నడుస్తున్నాయో చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. హుందాగా రాజకీయాలు చేయాలని చాలా సార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేకు చెప్పానని తెలిపారు. ఎమ్మెల్యే సంస్కారం ఏమిటనేది ప్రజలంతా చూస్తున్నారని అన్నారు.జడ్చర్లకు మూడేళ్ల కిందట నీళ్లు వస్తే ఇప్పటికీ అదే వీడియో పెట్టి చూపిస్తున్నారంటూ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వ్యవహారశైలిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఎప్పుడూ నీళు రాలేదని చెప్పారు. నీ స్వగ్రామంలోని అసైన్డ్‌ల్యాండ్‌ను డబుల్ బెడ్ రూం ఇళ్లకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేటాయించామని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.

భర్త చనిపోతే భార్యకు పింఛను - దివ్యాంగ, గీత, డయాలసిస్ మొదలైన బాధితులకు భారీ ఊరట!

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం ఆసరా పింఛన్ల బదిలీ ప్రక్రియలో ఒక చారిత్రాత్మక మార్పును తీసుకొచ్చింది. పింఛను పొందుతున్న వ్యక్తి మరణిస్తే, ఆ పింఛనును వారి జీవిత భాగస్వామి పేరుకు మార్చే ప్రక్రియను సులభతరం చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గతంలో పింఛను పొందుతున్న భర్త మరణిస్తే ఆయన భార్యకు వితంతు పింఛను రావడానికి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చేది. కార్యాలయాల చుట్టూ తిరగడం, అధికారుల పరిశీలన వంటి కారణాల వల్ల నెలల సమయం పట్టేది.ఇక నుంచి ఆ సమస్య లేకుండా ఆదేశాలు జారీచేసింది. ఇప్పటివరకు వృద్ధాప్య పింఛను పొందుతున్న భర్త మరణించిన సందర్భంలో అతని భార్యకు మాత్రమే పింఛను మంజూరు పొందే నిబంధన ఉండేది. దీనిని దివ్యాంగులు, గీత, చేనేత కార్మికులు, డయాలసిస్, హెచ్‌ఐవీ, ఫైలేరియా పింఛనుదారులకు కూడా విస్తరించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీని ప్రకారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.దివ్యాంగ, గీత, చేనేత, ఇతర వర్గాలలో పింఛను పొందుతూ తమ భర్తలను కోల్పోయిన మహిళలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వారికి మద్దతుగా తక్షణ పింఛను సహాయం అందించాలని కోరుతూ సెర్ప్? సీఈఓ దివ్యా దేవరాజన్ ఇటీవల ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. వీటిని తక్షణమే ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.భర్త మృతి చెందిన తర్వాత భార్యకు పింఛనుదివ్యాంగ, గీత, చేనేత కార్మికులు, డయాలసిస్, హెచ్‌ఐవీ, ఫైలేరియా వర్గాల కింద మరణించిన పింఛనుదారుడి భార్య వయస్సు 57 సంవత్సరాల కంటే తక్కువగా ఉంటే, వితంతు పింఛను ఇవ్వడం జరుగుతుంది. ఆమెకు 57 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉంటే వృద్ధాప్య పింఛను మంజూరు చేస్తారు.ఁ, బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ, మరణించిన పింఛనుదారుని ఆధార్ కార్డు, మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు సమర్పించాలి. సంబంధిత అధికారులు పత్రాలను పరిశీలిస్తారు. చేయూత పోర్టల్‌లో వివరాలను నమోదు చేసి, అర్హతను నిర్ధరిస్తారు. ఆ తర్వాత పింఛను మంజూరు చేస్తారు.

Printed Published and Owned by Godishala Somaiah Published from H.No 15-76 (V&M)Medipally,(Dist) Medchal Malkajgiri - 500098. Printed at Sree Sesha Sai Enterprises,Plot no 19, IDA Balanagar, Hyderabad Editor: Godishala Somaiah,email: nhnews24@gmail.com ,ph : 9912580066 RNI APTEL/2012/45237